APTEL 2009/31957 NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | మంగళవారం | 05-11-2024 | సంపుటి : 15 | సంచిక : 123 | పేజీలు : 12 | వెల : 5/-



**రాహుల్ ఉండేది గంటే!**

2లో



**ఆదర్శమూర్తి వీటి అబ్రహం**

2లో



## తెలంగాణలో అభివృద్ధికి పైసలు లేవు

- ఎమ్మెల్సీ కోదండరాం సంచలన వ్యాఖలు
- బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి అస్తవ్యస్తం
- ప్రజాస్వామ్య తెలంగాణ కొరకు విధానాలు రూపొందిస్తున్నాం
- విద్య, వైద్యంపై పూర్తిస్థాయిలో విశ్లేషణ
- రాష్ట్ర అభివృద్ధికి కృషి



**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :** తెలంగాణలో అభివృద్ధికి పైసలు లేవని, బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి పూర్తిగా అస్తవ్యస్తంగా మారిందని, ప్రజాస్వామ్య తెలంగాణ నిర్మాణానికి విధి విధానాలు రూపొందిస్తున్నామని ఎమ్మెల్సీ కోదండరాం అన్నారు. ఆదివారం హుజూరాబాద్ లోని సిటీ సెంటర్ హాల్ లో ఏర్పాటు చేసిన పౌర సమాజంతో మాటముచ్చట కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లా డారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఏ ఒక్కరితో జరగలేదని, తెలం గాణ ప్రజల అందరి సహకారంతోనే రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైం దని అన్నారు. బీఆర్ఎస్ 10 సంవత్సరాల పాలన లో పోరాడే గుణం మర్చిపోయామని ప్రభుత్వానికి వ్యతిరేకంగా సమస్యల పై పోరాడితే నాటి ముఖ్యమంత్రి నిర్బంధాలకు గురి చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలు వినేం దుకు సిద్ధంగా ఉన్నప్పుడు పోరాటాలు ఎందు కని ఆయన అన్నారు. గత పది సంవత్సరాల కాలంలో తెలంగాణలో అభివృద్ధి కంటే అప్పు లు ఎక్కువ అయ్యాయని, తెలంగాణను అభి వృద్ధి చేయాలంటే నిధుల కొరత ఉందని, ప్రతి నెలా అప్పులు కట్టడానికి ఇబ్బందిగా ఉంద న్నారు. తెలంగాణ రాష్ట్రం

మిగతా 2వ పేజీలో...

## సర్వేకు రంగం సిద్ధం

- అన్ని వివరాలు పక్కాగా తెలపాలని అధికారుల సూచన
- తప్పుడు సమాచారం ఇస్తే క్రిమినల్ చర్యలు : బీసీ కమిషన్
- కులం, ఆస్తి, అప్పులతో పాటు 75అంశాలతో ప్రశ్నావళి
- ప్రతి కుటుంబానికి ఒక సీరియల్ నంబర్ కేటాయింపు
- ఉద్యోగ, ఉపాధి వివరాలు సైతం పక్కాగా రికార్డు

2లో



# రేవంత్... ఎక్స్ సీఎం?



- కాంగ్రెస్ వర్గాలే తప్పదంటున్న వైనం
- తెలంగాణకు కొత్త సీఎం అంటూ బీజేపీ నేత మహేశ్వర్‌రెడ్డి జోస్యం
- రాహుల్‌కు ఇప్పటికే ఉప్పందించిన రేవంత్‌రెడ్డి వ్యతిరేక కూటమి నేతలు
- మంత్రివర్గంలోనే రేవంత్‌కు వైరివర్గం
- హైడ్రా, మూసీ, ఆరు గ్యారెంటీలే రేవంత్ పుట్టి ముంచనున్నట్లు ప్రచారం
- స్వయంకృతాపరాధం వల్లే కేసీఆర్‌కు అధికారం కట్టబెట్టని తెలంగాణ ఓటర్లు
- ఇప్పుడు రేవంత్‌కు అదే పరిస్థితి ఎదురు
- కాంగ్రెస్‌పై ప్రజల్లో పెరిగిన అసంతృప్తి
- అనూహ్యంగా బీఆర్ఎస్‌కు సానుభూతి
- మేల్కొంటున్న గులాబీ ఆశావహులు



**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :** తెలంగాణ బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి, త్వరలో రాష్ట్రానికి కొత్త సీఎం రాబోతున్నట్లు ఓ బాంబు పేల్చారు. ఇది ఎంతవ-రకు నిజమన్నది పక్కన బెడితే, మహేశ్వర్‌రెడ్డి మాత్రం చూడండి మీకే తెలుస్తుంది, నాకు ఉన్నది పక్కా సమాచారమని ధీమా వ్యక్తంచేస్తున్నారు. దీంతో ఉలిక్కిపడ్డ కాంగ్రెస్ శ్రేణులు, ముఖ్యంగా రేవంత్ అనుచరగణం అందుబాటులో ఉన్న నేతల వద్దకు పరుగులు తీస్తూ ఇందులో నిజమెంత? అని ఆరా తీస్తున్నారు. అయితే కాంగ్రెస్ హైకమాండ్‌తో టచ్‌లో ఉండే సీనియర్ నాయకులు, రేవంత్? పొడ అసలే గిట్టని నేతలు ఇప్పటికే రాహుల్‌గాంధీకి చేరవేయాల్సినదంతా చేరేసారని విశ్వసనీయ సమాచారం. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శత్రువులు మరెవరో కాదు, స్వయానా ఆయన క్యాబినెట్‌లో ఉన్న మంత్రులేననేది రాష్ట్ర రాజకీయాల్లోఅన్నిపార్టీలకు తెలిసిన నగ్నసత్యం. కారణం, వారందరూ ముందునుండీ కాంగ్రెస్‌లోనే ఉన్నవారు కావడం. అందులో కొందరు అప్పటికే రాజకీయాల్లో కనుమరుగైపోయినవారు కూడా. అయితే నచ్చినా, నచ్చకపోయినా, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది రేవంత్ వల్లేనన్నది ఆయన వర్గం మాట. కేసీఆర్ స్వయంకృతాపరాధాలవల్లే, ప్రత్యామ్నాయం లేక కాంగ్రెస్ గెలిచిందనేది రాజకీయ విశ్లేషకుల మాట. ఇప్పుడు రేవంత్ స్వ-యంకృత పరాధాలే ఆయనను పదవి నుండి దించేయబోతున్నట్లు బీజేపీచెప్పిన మాటేకాదు. ఇందులో మాత్రం ఉన్నది వాస్తవం పాలన పట్ల అవగాహనలేని ముఖ్యమంత్రి, మంత్రుల వల్ల రాష్ట్రం అథోగతి పాలవుతోందన్నది అభిప్రాయం కూడా తోడయింది. హైడ్రా, మూసీ, రుణమాఫీ, రైతుబంధు బంధు, ఆరు గ్యారెంటీలు రేవంత్ పుట్టి ముంచాయి. అన్నింటికంటే ముఖ్యంగా కేసీఆర్‌ను దారుణంగా తిట్టడమనేది బాగా దెబ్బతీసింది. ఈ విషయాలన్నీ కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీకి సవివరంగా తెలియడంతో రేవంత్‌పై ఆయన తీవ్ర అసంతృప్తితో వున్నారని మహేశ్వర్ రెడ్డి అన్నారు. ఏడుసార్లు ఢిల్లీకి వెళ్లినా రాహుల్ అపాయింట్‌మెంట్ దొరకక తిరిగివచ్చారని తెలిపారు. దీన్నిబట్టి రేవంత్‌ను రాహుల్ దూరం పెట్టారని స్పష్టంగా అర్థమవుతోందన్నారు. ఇంకోపక్క రేవంత్ వయనాడ్ వెళ్లినా ప్రియాంక కూడా కలవలేదట. ఇవన్నీ రేవంత్‌రెడ్డికి మూడిందని తెలియడానికి సంకేతాలుగా మహేశ్వర్ రెడ్డి చెబుతున్నారు. విచిత్రంగా, గాంధీభవన్ లో కూడా ఇదే చర్చ

మిగతా 2వ పేజీలో...

## రాహుల్ నిజంగానే రేవంత్‌ను సైడ్ చేసేశారా?

- రాహుల్‌తో రేవంత్‌కు గ్యాప్ ఏర్పడిందని గుసగుసలు
- రాహుల్ పర్యటన ప్రకటన వెనుక అంశాలే ఆసక్తి
- రాహుల్ రాకను సీఎం ఎందుకు ప్రకటించలేదనే చర్చ

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :** తెలంగాణ రాజకీయాల్లోఅతితక్కువ సమయంలో ఊహించని గుర్తింపు, అవకాశాలు సృష్టించుకున్నది సాధించుకున్నది ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి అని చెప్పడంలో ఎంత మాత్రం అతిశయోక్తి లేదు. దీనికంతటికీ రేవంత్ ప్లానింగ్, కలిసి వచ్చిన సమయం,అధిష్టానం పెద్దలు కల్పించిన అవకాశాలు అనేది నిజం. ముఖ్యంగా పార్టీ యువనేత రాహుల్ గాంధీ కల్పించిన ప్రోత్సాహం దీనికి కారణం అని అనుకోవచ్చు. అయితే, రాహుల్ తోరేవంత్ రెడ్డి కి గ్యాప్ వచ్చిందని అంతర్గత గుసగుసలు మొదలయి రాజకీయ పార్టీలు బహిరంగంగా ప్రకటించేవరకూ చేరిపోయింది. తాజాగా దీనికి సంబంధించి ఓ కీలక అప్డేట్ వెలుగులోకి వచ్చింది. తెలంగాణ రాష్ట్ర సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయం

మిగతా 2వ పేజీలో...

## 'కారు' కట్టడికి కాంగ్రెస్ ప్లాన్!

- కేసీఆర్ సహా బీఆర్ఎస్ నేతల అరెస్టులు తప్పవా?
- అరెస్టు చేస్తే ప్రజలలో సానుభూతి పెరిగే అవకాశం ఉందన్న చర్చ
- తొందరపడి అరెస్ట్ చేపట్టొదన్న ఆలోచనలో అధిష్ఠానం
- నోటీసులు ఇవ్వడానికి సిద్ధమౌతున్న ప్రభుత్వం
- కోలుకోలేని షాక్ ఇచ్చే ఆలోచనలకు పదును





**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :** వీటికంటే ముందే ఇటీవల సియోల్ పర్యటనలో రెవె-న్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దీపావళి తర్వాత పొలిటికల్ బాంబులు పేలుతాయని హెచ్చరించారు. ఆయన చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాలలో సంచలనంగా మారాయి. ఇక మ-రోవైపు సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు వాడపల్లి నుంచి సెక్యూరిటీ లేకుండానే పాదయాత్ర చేస్తానని సంచలన ప్రకటన చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇచ్చి ఎగ్గొట్టిన 6 గ్యారంటీల పై నిలదీస్తామని హెచ్చరించారు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమయింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చోటు చేసుకున్న విద్యుత్ అవకతవకలపై సమగ్రంగా దృష్టి సారించింది. ఈ క్రమంలో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ కు ప్రభుత్వం నోటీసులు జారీ చేసింది. విద్యుత్ కొనుగోలుకు సంబంధించి జరిగిన అవకతవకలపై జస్టిస్ మదన్ భీమ్రావు లోకూర్ కమీషన్ ప్రభుత్వానికి ఇటీవల ఒక నివేదిక సమర్పించింది. ఆ నివేదిక ఆధారంగా ప్రభుత్వం తదుపరి చర్యల దిశగా అడుగులు వేసేందుకు ప్రయత్నాలు చేస-్తున్నట్టు తెలుస్తోంది. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో ప్రభుత్వం నియమించిన కమీషన్ దాదాపుగా విచారణ పూర్తి చేసింది. జస్టిస్ ఘోష్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం

మిగతా 2వ పేజీలో...

## కొత్త పార్టీ!

- బీసీల ఓటు బ్యాంకే లక్ష్యంగా కొత్త పార్టీ రాబోతుందనే ప్రచారం?
- ఉద్యమాల పురిటి గడ్డలో మరో పార్టీ పురుడుపోసుకోబోతుందా?
- మిర్యాలగూడ వేదికగా బీసీల పార్టీ బీజం పడినట్లేనా?



**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :** బీసీల ఓటు బ్యాంకే లక్ష్యంగా కొత్త పార్టీ రాబోతుందనే ప్రచారం?అన్ని పార్టీల బీసీ నేతలు చేరబోతున్నట్లు ప్రచారం ఉద్యమాల పురిటి గడ్డగా ఉన్న తెలంగాణలో మరో కొత్త పార్టీ పురుడు పోసుకోబోతుందా? దీనిపై కొందరు నేతలు గ్రౌండ్ వర్క్ రెడీ చేస్తున్నారా? సామాజిక న్యాయమే లక్ష్యంగా ఆవిర్భవించబోయే పార్టీలో బడా నేతలే ఉన్నారా? వీటన్నింటికి అవుననే సమాధానమే వస్తోంది. కొత్త పార్టీ పెట్టి బీసీలను ఏకం చెయ్యాలనే ఆలోచనలో కొందరు నేతలు ఉన్నారట. ఇంతకీ జాతీయ పార్టీల హవాను కొత్త పార్టీ తట్టుకోగలదా? తెలంగాణలో ఎన్నికలు జరిగి ఏడాది కావస్తోంది. అయితే వచ్చే ఎన్నికలే లక్ష్యంగా కొందరు నేతలు ఇప్పటి నుంచే పావులు కదుపుతున్నారు. ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా కొత్తపార్టీ పెట్టబోతున్నారు. బీసీల ఓటు బ్యాంకే లక్ష్యంగా కొత్త పార్టీ రాబోతుందనే ప్రచారం జరుగుతోంది. తెలం గాణలో బలమైన

మిగతా 2వ పేజీలో...



# రాహుల్ ఉండేది గంటే!

- హైదరాబాద్‌లో రాహుల్ 'టైం'టేబుల్ ఫిక్స్
- బీసీ మేధావుల భేటీలో పీసీసీ చీఫ్ వెల్లడి
- కుల గణనలో అంశాలపై చర్చించే ఛాన్స్
- పరిగణనలోకి అన్ని పార్టీల అభిప్రాయాలు

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
బీసీ మేధావులతో టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ భేటీఅయ్యారు నవంబర్ 5వ తేదీన కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ హైదరాబాద్‌కు రానున్న నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యత సంతరించుకున్నది. బీసీ కుల గణనకు ప్రభుత్వం శ్రీకారం చుట్టడంతో సలహాలు, సూచనలు ఇవ్వాలని మేధావులను మహేష్ కుమార్ గౌడ్ కోరారు. బిజీ షెడ్యూల్ వల్ల హైదరాబాద్‌లో రాహుల్ గాంధీ గంటసేపు మాత్రమే భేటీలో పాల్గొంటారని అన్నారు. కుల గణనలో ఎలాంటి అంశాలు ఉండాలో సూచించాలని రిక్వెస్ట్ చేశారు. కాగా, కాంగ్రెస్ ప్రభుత్వం కులగణనను ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఇందుకోసం పకడ్బందీగా ఏర్పాట్లుచేస్తోంది. పీసీసీ ఆధ్వర్యంలో నవంబర్ 6 లేదా 7న అఖిల పక్ష సమావేశం నిర్వహిస్తామని ఇప్పటికే మహేష్ కుమార్ గౌడ్ ప్రకటించారు. కుల గణనపై అన్ని పార్టీల అభిప్రాయాలు పరిగణలోకి తీసుకుంటామని వివరించారు. రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ సర్కార్ ముందుకెళ్తుందని వివరించారు.

# 'కారు' కట్టడికి కాంగ్రెస్ ప్లాన్!

మొదటిపేజీ తరువాయి..
ఈ కమిటీని నియమించింది. ఈ కమిటీ కూడా మరో రెండు రోజుల్లో నివేదిక ఇవ్వనుంది.

### నోటీసులకు రంగం సిద్ధం

కాళేశ్వరం ఎత్తిపోతల పథకం నిర్మాణంలో జరిగిన అవకతవకలపై మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావుకు నోటీసులు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధమైనట్టు తెలుస్తోంది. రేవంత్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాళేశ్వరం ఎత్తిపోతల పథకంపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. దాని నిర్మాణం వెనుక భారీగా అవినీతి జరిగిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై విచారణ నిర్వహించేందుకు ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఆ కమిటీ ఇన్ని రోజులుగా సమగ్రంగా దర్యాప్తు జరిపింది. వేగంగా ఒక నివేదికను రూపొందించింది. ఈ నివేదిక ఆధారంగా ప్రభుత్వం చర్యలు తీసుకునే అవకాశాలున్నాయని తెలుస్తోంది. ఇక ఫార్ములా ఈ%-%రేస్ నిర్వహణలో నిబంధనలు పాటించలేదని ప్రభుత్వం ఇప్పటికే ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చింది. ఏసీబీ దర్యాప్తుకు ఆదేశాలు జారీ చేసింది. సంయుక్త సంచాలకుడి స్థాయి అధికారి ఆధ్వర్యంలో ప్రత్యేకమైన దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసింది. ఫార్ములా ఈ-రేస్ నిర్వహణలో కేటీఆర్, మున్సిపల్ శాఖ కార్యదర్శిగా పనిచేసిన అరవింద్ కుమార్, ఇతర అధికారులకు నోటీసులు జారీ చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.

### కోలుకోలేని షాక్ ఇస్తుందా?

ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టేందుకు పాదయాత్ర చేస్తానని కేటీఆర్ ఇటీవల వ్యాఖ్యానించిన నేపథ్యంలో ఆయన పాదయాత్ర మొదలుపెట్టక ముందే కోలుకోలేని షాక్ ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ ఏడాది చివరిలోగా కేటీఆర్‌ను అరెస్టు చేస్తారని ప్రచారం జరుగుతుంది. కాంగ్రెస్ నాయకులు కూడా అంతర్గత సంభాషణలో ఇదే విషయం గురించి మాట్లాడుతున్న నేపథ్యం. ఒకవేళ ఆయనను అరెస్టు చేస్తే ప్రజలలో విపరీతమైన సానుభూతి పెరిగే అవకాశం ఉందని అందువల్లే అటువంటి కార్యక్రమాన్ని ముందే చేపట్టకూడదని ప్రభుత్వ పెద్దలు ఆలోచనలో ఉన్నట్టు తెలుస్తోంది. అయితే ఇదే నెలలో ప్రభుత్వం అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు నిర్వహించడానికి ప్రణాళిక రూపొందిస్తుంది. శాసనసభ వేదికగా గత ప్రభుత్వంలో చోటు చేసుకున్న అక్రమాలను, అవకతవకలను మంత్రివర్గంలో శాసనసభలో సుదీర్ఘంగా చర్చించిన అనంతరం అందులో కేసీఆర్, ఇతర వ్యక్తులపై చర్యలు తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. మొత్తంగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యాఖ్యానించినట్టుగానే పొలిటికల్ బాంబులు పేల్చడానికి సిద్ధమైనట్టు రేవంత్ రెడ్డి సర్కార్ సంకేతాలు ఇస్తోంది.

# రేవంత్.. ఎక్స్ సీఎం?

మొదటిపేజీ తరువాయి..
జరుగుతుండటం. అక్కడ కూడా రేవంత్‌ను తప్పిస్తారని గట్టిగా చెబుతున్నారు. మరో విషయం ఏమిటంటే, ప్రజల్లో కాంగ్రెస్ పట్ల ఏర్పడిన ఏహ్యాభావం ఊహించని రీతిలో బీఆర్ఎస్‌కు సానుభూతిని తెచ్చిపెట్టింది. అప్పుడే బాగుండేదని ఇప్పుడు రాష్ట్ర ప్రజ భావిస్తున్నట్లు సర్వేలు కూడా చెబుతుండటంతో కొంతమంది ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ వైపు చూస్తున్నట్లు సమాచారం. అందులో నిన్న మొన్నటి జంపింగ్ జపాంగ్‌లు కూడా ఉండటం విశేషం. ఎలాగూ అనర్హత వేటు తప్పదని తేలిపోయింది. ఉప ఎన్నికలు వస్తే అన్నీ బీఆర్ఎస్‌కే పోతాయనేది వారి ఆలోచన. ముందే కేసీఆర్ కాళ్లమీద పడి కాన్సిట్యూయెన్సీ మీద కర్చీఫ్ వేస్తే బెటర్ కదా. ఆరు గ్యారెంటీలు వదిలేసి, హైడ్రా, మూసీల మీద రేవంత్ ఎందుకు పడ్డాడు. హైడ్రా తన కోసం, మూసీ హైకమాండ్ కోసమనే బీఆర్ఎస్ నేతల సెటైర్ల మధ్య, కాంగ్రెస్ నాయకులు కూడా ఇది వసూల్ రాజా వ్యవస్థ అని బాహటంగానే అంటున్నారు. ఇక నెలకోసారి ఐఎఎస్, ఐపీఎస్‌ల బదిలీలు చికాకు కలిగిస్తున్నాయి. బదిలీ అయినవారు వెళ్లి అక్కడ సీట్లో కూర్చోకముందే మరోచోటికి ట్రాన్స్‌ఫర్ వస్తోంది. ఇలా అయితే వారికి కొత్త ప్రాంతం, విభాగంపై పట్టు ఎలా దొరుకుతుంది? పనెలా చేస్తారు? అందుకే రాష్ట్రమంతటా, ట్రాఫిక్ జామ్‌లు, చెత్త, రోడ్లు, హత్యలు, దోపిడీలు, కాలుష్యం, అనారోగ్యాలు చెలరేగిపోతున్నాయి. ముఖ్యమంత్రి, మంత్రులకెలాగూ పనిరాదు, అర్థం కాదు. కనీసం అధికారులనన్నా పనిచేయనిస్తే ప్రజలకు కొంచెం ఉపశమనం లభించేదని విశ్లేషకుల అభిప్రాయం. ఇప్పటికే కొంతమంది ఉన్నతాధికారులు బీఆర్ఎస్‌తో టచ్‌లో ఉంటున్నట్లు సమాచారం. ఎలాగూ రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనన్నది వారి నమ్మకంగా చెబుతున్నారు. ప్రధానంగా మల్లు భట్టి విక్రమార్క, ఉత్తమ్‌కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ముఖ్యమంత్రి పోస్టు కోసం తెగ ప్రయత్నిస్తున్నారని కాంగ్రెస్ వర్గాల అంతర్గత చర్చలు. నిజానికి కూడా వారు తప్ప ఇంకెవరూ లేరు. పొంగులేటి పాలపొంగులను ఇప్పుడు అధిష్టానం నమ్మడంలేదు. కాకతీయ కెనాల్ అంత కూడా లేని కొరియా కాలువను పట్టుకుని మూసీ రిజొనవేషన్ అనీ, బ్యూటిఫికేషన్ అని, రివర్ ఫ్రంటనీ పదిహేను రోజులు తిరిగి, సమాధానం లేక బాంబులేస్తాం, పేల్చేస్తామంటే, కేరళ నుంచి వచ్చి మరీ తిట్టిన తిట్టు తిట్టకుండా తిట్టితిట్టి పోశాడట అధిష్టానం దూత. ఇటువంటి వాటి వల్ల, ఇంకా మంత్రివర్గ విస్తరణ వాయిదాకు కూడా ముఖ్యమంత్రి మార్పు ఆలోచనే కారణమని మహేశ్వర్‌రెడ్డి చెప్పిన మరోమాట. కేటీఆర్ కూడా ఎక్కడా దొరక్కుండా నాలుగేళ్ల తర్వాత అధికారంలోకి రావడమే మా లక్ష్యమని చెబుతున్నాడు. ఈ వ్యూహాత్మక రాజకీయాల నడుమ తెలంగాణ నలిగిపోతోంది. ఏదేమైనా 2025 మాత్రం పసందైన రాజకీయ విందుని మాత్రం ఇవ్వబోతోందని అన్ని పార్టీల గట్టి నమ్మకం, కాంగ్రెస్‌తో సహా!

# ఆదర్శమూర్తి వీటి అబ్రహం : సీతారామయ్య

**నీలగిరివార్త - ఆదిలాబాద్ ప్రతినిధి :**
మంచిర్యాల జిల్లా మందమర్రి ఏరియాలోని అన్ని గనులతో పాటుగా ఏఐటీయూసీ కార్యాలయంలో సోమవారం వి టి.అబ్రహం సార్ నలభై ఏళ్ల వర్ధంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఏరియా, గని స్థాయి నాయకులు కార్మికులతో కలిసి కేకే5, కేకే2 ఉపరితల గని, వర్క్ షాప్, ఏరియా స్టోర్ కేంద్రాలుగా వీటి అబ్రహం సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సాయంత్రం ఏఐటీయూసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సభ కార్యక్రమంలో నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏరియా బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ మాట్లాడుతూ వీటి అబ్రహం అమరత్వం పొంది నేటికి నాలుగు దశాబ్దాలు పూర్తి కావస్తున్నది అని అన్నారు. నలభై ఏళ్ల క్రితం కార్మికులకు, రైతులకు చేసిన సేవలను సాధించిన హక్కులను నాడు నెలకోని ఉన్న సమస్యలను వివరించారు. అనంతరం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య మాట్లాడుతూ అబ్రహం లాంటి నాయకుడు లేకపోవడం దురదృష్టకరమని అన్నారు. నక్సలైట్ల ముసుగులో భూస్వాముల కిరాయి ఏజెన్సీ వ్యక్తుల చేతిలో హత్యకు గురయ్యారని అన్నారు. కార్మికుల సంక్షేమం కోసం సింగరేణి యాజమాన్యంతో రాజీలేని పోరాటం చేసారని, ఫ్యూడల్ వ్యవస్థ పై తిరుగుబాటు చేసి ప్రజలను చైతన్య పరిచిన చైతన్య రథం అబ్రహం అని అన్నారు. ఈ సమావేశంలో బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్, జాయింట్ సెక్రెటరీ కంది శ్రీనివాస్, అసిస్టెంట్ సెక్రెటరీ సోమిశెట్టి రాజేశం, పి.బాణయ్య, ఆర్నకొండ ఆంజనేయులు, రాజేష్ యాదవ్, కోటయ్య, పొన్నం శ్రీనివాస్, అంతోని దినేష్, టేకుమట్ల తిరుపతి, ఆంటోనీ దినేష్, గాండ్ల సంపత్, శర్మ, మర్రి కుమార్, కే ఓదెలు, ప్రేమ్ లాల్, పరి పెల్లి రాజేశం, కాసం సమ్మయ్య, విక్రమ్ సింగ్, షాదుల సంపత్, సాంబ శ్రీకాంత్, ఉదరి శ్రీకాంత్, ఓ.శ్రీకాంత్, పెల్లి రాజేశం, బైరిపోశాలు, పొన్నం శ్రీనివాస్, మిట్ట పోషం తదితరులు పాల్గొన్నారు.



# సర్వేకు రంగం సిద్ధం

- అన్ని వివరాలు పక్కాగా తెలపాలని అధికారుల సూచన
- తప్పుడు సమాచారం ఇస్తే క్రిమినల్ చర్యలు : బీసీ కమిషన్
- కులం, ఆస్తి, అప్పులతో పాటు 75అంశాలతో ప్రశ్నావళి
- ప్రతి కుటుంబానికి ఒక సీరియల్ నంబర్ కేటాయింపు
- ఉద్యోగ, ఉపాధి వివరాలు సైతం పక్కాగా రికార్డు

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
తెలంగాణలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు రంగం సిద్ధమైంది. నవంబర్ 6 నుంచి 20 రోజులపాటు అధికారులు సర్వే చేపట్టనున్నారు. ఇందులో భాగంగానే ఇండ్లకు నంబర్లు వేసే పనిలో సిబ్బంది బిజీగా ఉండగా 150 కుటుంబాలకు ఒక ఎన్యూమరేటర్ ను నియమించినట్లు సమాచారం. కాగా ఈ సర్వేతో తెలంగాణ రాష్ట్ర సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయం లెక్క తేలుతుందని రేవంత్ సర్కార్ యోచిస్తోంది. అయితే సర్వేలో కులం, మతం, ఆస్తి, అప్పులకు సంబంధించి తప్పుడు సమాచారం ఇస్తే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని బీసీ కమిషన్ చైర్మన్ జి.నిరంజన్ హెచ్చరించారు.

### మొత్తం 75 ప్రశ్నలు

ఈ మేరకు అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసేందుకు ఈ ప్రక్రియ చేపడుతున్నట్లు నిరంజన్ తెలిపారు కుటుంబ సర్వేలో కులంతో పాటు ఆదాయం, ఆస్తులు వంటి వ్యక్తిగత వివరాలను వెల్లడించాలని సూచించారు. మొత్తం 75 ప్రశ్నలతో రూపొందించిన ఫార్మాట్‌లో సమగ్ర సమాచారాన్ని నమోదు చేయనున్నట్లు చెప్పారు. ఆయా కులాల జనాభా ఎంత, కుటుంబంలో సభ్యులెందరు,ఏం చదువుకున్నారు, ఏం ఉద్యోగం చేస్తున్నారు, ఎంత సంపాదిస్తున్నారు, ఆస్తిపాస్తుల వివరాలు, ఎలా సంపాదించారు, ఏ పథకాల లబ్ధిపొందారు వంటి అంశాలను రికార్డు చేయనున్నారు.



### ప్రతి కుటుంబానికి ఒక నంబర్

ఇక ప్రతి కుటుంబానికి ఒక సీరియల్ నంబర్ కేటాయించారు. మొదటి దశ11 కాలమ్స్ లో సాధారణ వివరాలు నమోదు చేస్తారు. కుటుంబ యజమానితో పాటు మొత్తం సంఖ్య, మాతృభాష, జెండర్, మతం, కులం, వయసు, ఆధార్ నంబర్ వివరాలు నమోదు చేయనున్నారు. రెండో దశలో 12 నుంచి 19 కాలమ్ లో విద్య వివరాలు సేకరిస్తారు. మొబైల్ నంబర్, దివ్యాంగుల రకం, వైవాహిక స్థితి, స్కూల్ లో చేరే నాటికి వయసు, విద్యార్హత, మీడియం, స్కూల్ మానేయడానికి కారణాలు ఇందులో రికార్డు చేయనున్నారు.

### ఉద్యోగ ఉపాధి వివరాలు కూడా...

ఇక 20 నుంచి 30వ కాలమ్ లో ఉద్యోగ ఉపాధి వివరాలు రికార్డు చేస్తారు. 31 నుంచి 40 కాలమ్ లో భూమి వివరాలు, ధరణి పాస్ బుక్ నంబర్, భూమిని ఏ రూపంలో పొందారు,పట్టానా,అసైన్డ్? భూమినా, అటవీ హక్కుల కింద పొందారా, నీటిపారుదల సౌకర్యం ఉందా, కౌలుభూమిలోసాగు చేస్తున్నట్టయితే విస్తీర్ణం వివరాలు సేకరించనున్నారు. 41 నుంచి 45 కాలమ్ లో రిజర్వేషన్? ప్రయోజనాలు నమోదు చేయనున్నారు 46 నుంచి 48లో రాజకీయ నేపథ్యం, వలసల వివరాలుంటాయి. 48 నుంచి 56లో ?ఆస్తులు, అప్పుల వివరాలు. ఈ ఐదేండ్లలో తీసుకున్న లోన్లు,వాటి అవసరం,ఎక్కడి నుంచి తీసుకున్నారనే వివరాలుంటాయి. ప్రస్తుతం వ్యవసాయం చేస్తున్నారా? పశుసంపద ఎంత ఆస్తులు, వాహనాలు, రేషన్ కార్డు నంబర్, నివాస గృహం విస్తీర్ణం, ఇల్లు రకం, తాగునీటి వనరు, కరెంట్, బాత్‌రూమ్, వంటకు ఏ ఇంధనం వాడుతున్నారో? అన్ని పక్కాగా తెలపాల్సివుంటుందని అధికారులు చెబుతున్నారు.

# తెలంగాణలో అభివృద్ధికి పైసలు లేవు

మొదటిపేజీ తరువాయి..
ఏర్పడిన తర్వాత ఐదు నుంచి ఆరు లక్షల కోట్ల అప్పులు చేసి అభివృద్ధి మాత్రం చేయలేదన్నారు. విద్య, వైద్యరంగంలో రాష్ట్రం పూర్తిగా పది సంవత్సరాల కాలంలో వెనుకబడిందని, దానిని దారిలో పెట్టాల్సిన అవసరం ఏర్పడిందని, త్వరలోనే విద్య, వైద్యంపై పూర్తిస్థాయిలో విశ్లేషణ చేసి వాటి అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. గడిచిన ఐదు సంవత్సరాల్లో కాళేశ్వరం నుంచి కనీసం 50 వేల ఎకరాలకు కూడా నీళ్లు పారలేదని, కాళేశ్వరం కట్టడానికి మాత్రం రూ. లక్ష కోట్లు ఖర్చయిందని అన్నారు. మిషన్ భగీరథలో కూడా రూ.50 వేల కోట్లు ఖర్చు చేశారని అన్నారు. డిస్కం, ట్రాన్స్కో , జెన్కోలు కూడా పూర్తిగా అస్తవ్యస్తంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ వ్యాప్తంగా 26 లక్షల కుటుంబాలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు అవసరం ఉంటే రెండు లక్షలు మాత్రమే కట్టి వదిలేశారన్నారు. తెలంగాణ రాష్ట్రం అన్ని విభాగాల్లో ఎమర్జెన్సీ ఏర్పడిందని వాటి పునరుద్ధరణ సమయం ఆసన్నమైందన్నారు. తెలంగాణ కోసం ప్రజలంతా ఏకమై పోరాడారని ,త్యాగాల తెలంగాణ ప్రజలకు భోగాలు కాదుకదా కనీస సౌకర్యాలైన కల్పించేలా బీఆర్ఎస్ ప్రభుత్వం చూడలేదని అన్నారు. తాను ఎమ్మెల్సీగా పదవీబాధ్యతలు తీసుకున్న తర్వాత పని ఎక్కువగానే చేస్తున్నానని, పబ్లిసిటీ అవసరం లేదని అందుకే మీడియా ముందుకు రావడం లేదన్నారు. హుజూరాబాద్ లోని అంబేద్కర్ భవన నిర్మాణంతో పాటు పీవీ జిల్లా సాధనకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగుల పట్ల స్పష్టమైన వైఖరితో ఉందని వారికి కొన్ని రోజుల క్రితమే ముఖ్యమంత్రి జాబ్ క్యాలెండర్ ను విడుదల చేశారని, వాటి అమలుపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటారన్నారు. తెలంగాణ జన సమితి ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి ముక్కెర రాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్ ఛార్జి వొడితల ప్రణవ్, ప్రజాసంఘాల నాయకులు వేల్పుల రత్నం, పలకల ఈశ్వర్ రెడ్డి, వేల్పుల ప్రభాకర్ పాల్గొన్నారు.



# రాహుల్ నిజంగానే రేవంత్‌ను సైడ్ చేసేశారా?

మొదటిపేజీ తరువాయి..
లెక్క తేల్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం నవంబర్ 6 నుంచి 20 రోజులపాటు మొత్తం 75 ప్రశ్నలతో రూపొందించిన ఫార్మాట్ లో సమగ్ర సమాచారాన్ని నమోదుచేయనున్న సంగతితెల్సిందే తెలిసిందే. దీనికి సంబంధించి ఇప్పటికే కసరత్తు పూర్తయింది. అయితే, ఈ విషయంలో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. అక్టోబర్ ఆరు లేదా ఏడో తేదిన కులగణనపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. ఈ నెల 5వ తేదీన సాయంత్రం 4 గంటలకు బోయినపల్లి గాంధీ ఐడియాలజీ సెంటర్‌లో కులగణనపై మీటింగ్ నిర్వహిస్తామని, ఈ సమావేశానికి తమ పార్టీ ముఖ్య నేత రాహుల్ గాంధీ కూడా హాజరు అవుతారని గౌడ్ వెల్లడించారు. రాష్ట్రప్రభుత్వం చేపట్టే ఈ కులగణన ప్రక్రియపై రాహుల్ వివరాలు అడిగి తెలుసుకుంటారని పీసీసీ అధ్యక్షుడు వివరించారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేత అయిన రాహుల్ తెలంగాణ రాష్ట్రానికి వస్తుండటం ఆసక్తిని రేకెత్తించే అంశమే. అయితే, ఈ పర్యటన వెనుక పరిణామాలే ఆసక్తిని కలిగిస్తున్నాయి. ఈ సర్వే రాష్ట్ర ప్రభుత్వం చేపడుతుండగా ప్రభుత్వం తరపున ఇంతటి కీలకమైన అంశాన్ని ముఖ్యమంత్రి ఎందుకు ప్రకటించడం లేదనేది కీలకంగా మారింది. ఒకవేళ పార్టీ పరమైన అంశంగా భావించినా, ఇటీవలే గాంధీభవన్లో నిర్వహించిన సమావేశంలో రాహుల్ గాంధీ షెడ్యూల్ గురించి సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు వెల్లడించలేదని పలువురు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిణామాలు గమనించిన వారు, సహజంగానే తమదైన శైలిలో ఈ విశ్లేషణలు చేస్తున్నారు. రాహుల్ గాంధీ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని సైడ్ చేసేశారు అనేది నిజమేనని చెప్తున్నారు. అందుకే పార్టీ పరంగానే సమాచారం వస్తోంది తప్ప ప్రభుత్వం నుంచి వెల్లడి కావటం లేదని చెప్తున్నారు. మరోవైపు రేవంత్ సన్నిహితులు దీన్ని కొట్టిపారేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమానికి పార్టీ నేతగా రాహుల్ ను ఆహ్వానించడం సరికాదు కాబట్టే పీసీసీ చీఫ్ ఈ మేరకు వివరాలు చెప్పారంటూ సర్దిచెప్తున్నారు.



# కొత్త పార్టీ!

మొదటిపేజీ తరువాయి..
రెండు జాతీయ పార్టీలతో పాటు బీఆర్ఎస్, పలు ప్రాంతీయ పార్టీలు న్నాయి. ఎవరికి వారు అధికారం కోసం పోరాడుతూనే ఉన్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణలో మరో కొత్త పార్టీ పురుడు పోసుకోబోతుందని ఆ దిశగా తెరవెనుక మంత్రాంగం జరుగుతోందన్న చర్చ పొలిటికల్ సర్కిల్ లో వినిపిస్తోంది. ఎన్నిక లకు ముందు, ఎన్నికల తర్వాత చాలా రాజకీయ పార్టీలు స్టేట్ లతో పుట్టుకొచ్చాయి.కొన్ని ఎన్నికల కోసమే పెడితే మరికొన్ని ఆశయాల కోసం పనిచేశాయి. సుమారు 100కి పైగా రాజకీయ పార్టీలున్నాయి.తెలంగాణలో బిజేపీ మినహా మిగిలిన ప్రధాన పార్టీలకు ప్రజలు అధికారాన్ని ఇచ్చారు. అయితే మెజార్టీ జనాబా ఉన్న బీసీలు మాత్రం ఇంతవరకు సీఎం కాలేదు. ఈ నినాదంతోనే కొత్తపార్టీ రాబోతుందని తెలంగాణలో చర్చ నడుస్తోంది. ఈ కొత్తపార్టీల్లో అన్నిపార్టీలకు చెందిన బీసీ నేతలు చేరబోతున్నారని ప్రచారం ఊపందుకుంది. అయితే కొత్త పార్టీ ఏర్పాటైయితే బలంగా ఉన్న బిజేపీని, అధికారంలోఉన్న కాంగ్రెస్ ను ప్రాంతీయ వాదంతో పుట్టిన బీఆర్ఎస్ ను తట్టుకోగలదా? అన్న ప్రశ్న కూడా ఉత్పన్నమవుతోంది. బీసీ సీఎం మంత్రాన్ని బిజేపీ కూడా జపిస్తోంది. ఈ క్రమంలో కొత్త పార్టీని బీసీలు నమ్ముతారో?లేదో?చూడాలి.

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు మంగళవారం 5-11-2024 05



## శివనామస్మరణతో మారుమోగిన చెన్న మల్లేశ్వర స్వామి ఆలయము





పెద్ద దోర్నాల నవంబర్ 4.

ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం, దోర్నాల్లోని చెన్న మల్లేశ్వర స్వామి ఆలయం శివనామ స్మరణతో మారు మోగింది. కార్తీక మాసం మొదటి సోమవారము పురస్కరించుకొని ఈ సందర్భంగా భక్తులు శివనామ స్మరణతో ఆలయమంతా మారుమోగింది. సోమవారం తెల్ల వారుజామున 4 గంటల నుండి స్నానాలు ఆచరించి మహి ళలు అధిక సంఖ్యలో పాల్గొని దీపాలను వెలిగించి, ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు, అభిషేకాలు, నిర్వహించారు. మహిళలు ఓం నమశ్శివాయ అంటూ పంచాక్షరి మంత్రాన్ని పట్టించారు. మహిళభక్తులు,ఆలయ పూజారి, బిల్వపత్రం లతో మల్లికార్జున స్వామికి ప్రత్యేక అభిషేకాలు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు జీడి హన్సిని



### వివిసి విద్యార్థినిని అభినందించిన మంత్రి పొంగులేటి

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి ప్రతినిధి, నవంబర్

జాతీయస్థాయి వాలీబాల్ పోటిలకు వివిసి విద్యార్థిని జీడి హన్సిని ఎంపికైంది. విద్యార్థిని జీడీ హన్సిని, వాలీబాల్ కోచ్ అక్బర్ అలీ సోమవారం రెవిన్యూ శాఖమంత్రి పొంగులేటి శ్రీని వాసరెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ హన్సిని జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనందుకు శుభాకాంక్షలు తెలియజేస్తూ జాతీయ స్థాయి పోటీలలో కూడా బాగా రాణించి పాఠశాలకు, తల్లిదండ్రులకు, తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తేవాలని అన్నారు.

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ స్టేట్ వారు అక్టోబర్ నెల 28, 29, 30 తేదిలలో పెద్దపల్లి జిల్లా రామగుండంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటిలలో ఖమ్మం జిల్లా టీమ్ ప్రధమస్థానంలో విజయం సాధించింది. ఈ పోటీలలో అత్యంత ప్రతిభ కనబర్చిన వివిసి స్కూల్ విద్యార్థిని జీడి హన్సినీని "స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా" వారు ఈ నెల 6నుండి 11వ తేదిలలో రాయ్ బరేలి (ఉత్తర ప్రదేశ్)లో నిర్వహించే జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికచేశారు. హన్సిని ఖమ్మం నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో వాలీబాల్ కోచ్ అక్బర్ అలీ వద్ద శిక్షణ పొంది జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనందున కోచ్ అక్బర్ అలీని, హన్సీనీని మంత్రి పొంగులేటి అభినందించారు. ఈ సందర్భంగా డివైఎస్ఓ సునీల్ రెడ్డి, ఎస్.జి.ఎఫ్ సెక్రటరీ, స్కూల్ ప్రిన్సిపాల్ హన్సినిని అభినందించి జాతీయ స్థాయిలో కూడా బాగా రాణించాలని ఆకాంక్షించారు. శుభాకాంక్షలు తెలియజేశారు.

## సోషలిస్ట్ సమాజాన్ని సాధించడమే అమర వీరులకు అర్పించే నివాళి

### సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ కార్యదర్శి ఎలదండి



ఖమ్మం( వైరా నీలగిరి వార్త నవంబర్ 4:

పెట్టుబడిదారీ దోపిడీ సమాజాన్ని ఓడించి, కార్మిక, కర్షక, కష్ట జీవుల, స్త్రీలకు సమాన హక్కులను సాధించడమే అమర వీరులకు అర్పించే నిజమైన నివాళియనీ, సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ పార్టీ మండల కార్యదర్శి ఎలదండి బాబు అన్నారు. వైరాలో సోమవారం అమర వీరుల సభను పార్టీ మండల నాయకులు బి రాము అధ్యక్షత నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలపై జరుగుతున్న పెట్టుబడిదారీ దోపిడీని, భూస్వాముల, పెత్తం దారుల అణచివేతను ఓడించాలని ఆయన కోరారు. దేశంలో జరుగుతున్న దోపిడీ విధానానికి వ్యతిరేకంగా పోరాడుతున్న విప్లవకారులను వేల మందిని హతమార్చారాన్ని నేడు కూడా, పెట్టుబడుదారే భూస్వామ్య విధానానికి వ్యతిరేకంగా పోరాడుతున్న విప్లవకారులను కాల్చి చంపుతున్నారని అన్నారు. ఎటువంటి న్యాయ విచారణ లేకుండా చేస్తున్నారని కోర్టులని పాలకులు తమకనుకూలంగా ఉపయోగించుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నేడు దేశంలో అదానీ,అంబానీల దోపిడీ పెరిగి పోతుందని, దీనికి పాలకుల వత్తాసు ఉన్నదని ఆయన అన్నారు. నేడు రైతాంగానికి పండించిన పంటలకు గిట్టుబాటు ధర పాలకులు ఇవ్వటం లేదని రైతును నిండా ముంచుతున్నారని ఇది తప్పుడు పద్ధతిని ఆయన విమర్శించారు. గిట్టుబాటు ధరలు లేక రైతులు ఆత్మ హత్యలు చేసుకుంటున్నారని, కనీసం రైతు బీమా గాని కౌలు రైతులకు రైతు భరోసా ఇవ్వటం లేదని ఆయన అన్నారు.దేశంలో పాలకులు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాల వలన, నిరుద్యోగము పెరిగిపోయిందని,దేశంలో ప్రవేటీకరణ, సరళీకరణ, గ్లోబలైజేషన్ విధానాలతోటి, దేశాన్ని సామ్రాజ్యవాదులకు, పెట్టుబడిదారీ వర్గాలకు తాకట్టు పెట్టారనీ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ,మహిళలకు రక్షణ లేదని, పేద ప్రజలకు జీవించే హక్కులు లేకుండా చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విప్లవోద్యమంలో తరిమెల నాగిరెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వరరావు, చంద్ర పుల్లారెడ్డి,రాయల సుభాష్ చంద్రబోస్, డివి కృష్ణ, కొల్ల వెంకయ్య,మాదాల నారాయణ స్వామి,కానూరి వెంకటేశ్వరరావు,అరునోదయ రామారావు,పంచాది నిర్మల, జంపాల ప్రసాద్, జార్జి రెడ్డి,పైలా వాసుదేవరావు, విక్రమ్ బత్తుల వెంకటేశ్వరరావు,నీలం రామచంద్రయ్య, పోట్ల రామనరసయ్య, భోగా శ్రీరాములు, గడ్డం వెంకటరామయ్య, ధర్మన్న,బాటన్న, ఎల్లన్న,రాయలచంద్ర శేఖర్,సుశేన, చింతా లక్ష్మి, వల్లూరు వెంకయ్య, పొట్లపల్లి శ్రీశైలం సుశేన, చింతా లక్ష్మి ల ఆశయ సాధన కోసం పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. అమరవీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించి జోహార్లు చె ప్పారు.ఈ కార్యక్రమంలో బెజవాడ రాము, లాలమ్మ, ఊటుకూరు వెంకటేశ్వరరావు, భోజడ్ల వెంకటేశ్వర్లు దొంతేబోయిన సుబ్బారావు, మురళి,తదితరులు పాల్గొన్నారు.

## తక్షణమే విఓఏలను విధుల్లోకి తీసుకోవాలి : జిల్లా అధ్యక్షులు పర్రె కోటయ్య

### నిర్లక్ష్యం వహిస్తే కోర్టు దిక్కర్న పిటిషన్ కు సిద్ధం : రాష్ట్ర కార్యదర్శి రమేష్ రాంజీ

### హైకోర్టు తీర్పును జిల్లాలో అమలు చేయాల్సిందే : పులిపాటి హేబేలు

బ్యూరో ఇన్చార్జి (ప్రకాశంజిల్లా) : నీలగిరి వార్త





రేపల్లె నియోజకవర్గం నగరం మండలం మరియు అద్దంకి నియోజకవర్గం జె పంగులూరు మండలం పరిధిలో తొలగిం చిన విఓఏలను వెంటనే విధుల్లోకి తీసుకోవాలంటూ జై భీమ్ రావ్ భారత్ పార్టీ జిల్లా అధ్యక్షులు " పర్రె కోటయ్య " పేర్కొన్నారు.సోమవారం నాడు బాపట్ల జిల్లా కలెక్టర్ కార్యా లయంలో నిర్వహిస్తున్న " ప్రజా సమస్యల పరిష్కార వేదిక " కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జె వెంకట మురళికి స్వయంగా జిల్లా అధ్యక్షులు పర్రె కోటయ్య కలిసి వెలుగు వివోఏల తొలగింపులను తక్షణమే నిలుపుదల చేయాలంటూ వివోఏల సంఘం ప్రతినిధులకు మద్దతుగా వినతి పత్రం అందించడం జరిగింది.ఈ సందర్భంగా నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం గత ప్రభుత్వ మాదిరిగానే పరిపాలనలో ఒంటెద్దు పోకడతో అడ్డగోలుగా అమలు పరుస్తున్న కక్ష సాధింపు చర్యలను తక్షణ మే విడనాడాలంటూ,లేదంటే రానున్న రోజుల్లో జగన్ కు పట్టిన గతే ఎన్డీఏ కూటమికి ప్రజలే బుద్ధి చెప్పాల్సి వస్తుందంటూ హెచ్చరించారు. వివరాల్లోకెళ్తే ప్రభుత్వ శాఖలో ఒకటైనటు వంటి పరిధిలో గల డి.ఆర్ .డి.ఏ (వెలుగు )వివోఏలకు మూడు సంవత్సరాల కాల పరిమితి సర్క్యులర్ రద్దు చేయాలని,తక్షణమే పెండింగ్ బకాయిలను వేతనాలు వెంటనే చెల్లించాలని, రాజకీయ వేధింపులు అక్రమ తొలగింపులు ఆపాలని,నిబంధన లకు వ్యతిరేకంగా తొలగించిన వారిని తిరిగి విధుల్లోకి తీసుకో వాలని జిల్లా అధ్యక్షులు పర్రె కోటయ్య రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.అనంతరం రాష్ట్ర కార్యదర్శి " రమేష్ రాంజీ " మాట్లాడుతూ ఎన్నికల హామీలో భాగంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం వీఆర్ఏలకు కాల పరిమితి సర్క్యులర్లను రద్దు చేస్తామని ఇచ్చిన హామీని అమలు పరచాల్సిందిగా ఆయన గుర్తు చేశారు.తదుపరి భీమ్ ఆర్మీ బాపట్ల జిల్లా అధ్యక్షులు " కొచ్చర్ల వినయ్ రాజు " మాట్లాడుతూ మహిళా మార్ట్ లను రద్దు చేయాలని,పొదుపు మహిళల వద్ద డబ్బు వసూళ్లు ఆపాలని,బలవంతపు కొనుగోళ్ళు ఆపాలని కోరారు.చివరగా భీమ్ రావు భారత్ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పోతర్లంక శివ వెంకటేశ్వరరావు తక్షణమే ఎన్డీఏ కూటమి ప్రభుత్వం వివో ఏ లకు తక్షణమే నాలుగు నెలల బకాయి వేతనాలు వెంటనే చెల్లిం చాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి అద్దంకి నియోజకవర్గం ఇన్చార్జి పులిపాటి హేబేలు మరియుబాధిత యానిమేటర్లుతదితరులు పాల్గొన్నారు.

## ఎన్డీఏ కూటమికి దివ్యాంగుల కృతజ్ఞత ర్యాలీ

### దివ్యాంగుల సంక్షేమాభివృద్ధికి కృషి చేస్తా టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కా రెడ్డి

ఎమ్మిగనూరు నీలగిరి వార్త(04 నవంబరు)





ఎమ్మిగనూరు పట్టణం టిడిపి జిల్లా అధ్యక్షులు పి తిక్కా రెడ్డి నివాసంలో మల్లెల గ్రూప్స్ అధినేత సామాజిక వేత్త వికలాంగుల సంక్షేమ సంఘాల గౌరవాధ్యక్షులు డాక్టర్ మల్లెల ఆల్ఫ్రెడ్ రాజు అధ్యక్షతన జిల్లా దివ్యాంగుల సాధికారత ఫోరం డిఈఎఫ్ అధ్యక్షులు బి సి నాగరాజు మరియు జేఏసీ కార్యవర్గ సభ్యులు కలిసి రాష్ట్ర వ్యాప్తంగా దివ్యాంగులు కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గం నుంచి ఆలూరు టు అమరావతి వరకు ఎన్డీఏ కూటమికి దివ్యాంగుల కృతజ్ఞత ర్యాలీ చేపట్ట బోతున్నట్లు తెలిపారు ఎన్డీఏ కూటమి భాగస్వాములైన టిడిపి జాతీయ అధ్యక్షుడు ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు జనసేన పార్టీ అధ్యక్షుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మీ సమక్షంలో కలిసి మా దివ్యాంగుల సమాజం కృతజ్ఞతలు తెలియజేసుకునేందుకు తగిన సహాయ సహకారాలు అందించాలని కోరారు ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించి తప్పకుండా ఈ జిల్లా నుంచి సాగే దివ్యాంగుల కృతజ్ఞత ర్యాలీకి సహకరిస్తూ ఎన్డీఏ కూటమి నేతలను కలిపిస్తానని హామీ ఇచ్చారు ఏపీ ఎన్జీఓస్ కార్యాలంలో దివ్యాంగుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు బి సి నాగరాజు ప్రధాన కార్యదర్శి ఎం శివశంకర్ కోశాధికారి ఎ ఆదిశేషయ్య లు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో మన దివ్యాంగుల సామాజిక హక్కులు చట్టాలు రాయితీ రిజర్వేషన్లు హరించు కుపోయిన తరుణంలో కర్నూలు జిల్లా వేదికగా సామాజికవేత్త మల్లెల ఆల్ఫ్రెడ్ రాజు సారథ్యంలో ఎన్నో బలమైన ఉద్యమాలు కొనసాగాయని ఆ ఉద్యమాల ఫలితమే నేడు మన దివ్యాంగుల సమాజం పొందుతున్న ఆరు వేల పెన్షన్ కావున ఈ ఆరు వేల పెన్షన్ తో పాటు ఇంకా మిగిలిన సామాజిక సంక్షేమ అభివృద్ధి ఫలాలు సాధించుకోవాలంటే మనమందరం కలిసికట్టుగా ఇండియా కూటమి ప్రభుత్వ పెద్దలకు ఈ కృతజ్ఞత ర్యాలీ ద్వారా వెళ్లి కలిసి విన్నవించుకోవాలని తెలియజేశారు త్వరలోనే ఈ ఎన్డీఏ కూటమికి దివ్యాంగుల కృతజ్ఞత ర్యాలీ కి సంబం ధించిన తేదీని ఖరారు చేస్తామని ఇందుకు జిల్లావ్యాప్తంగా ఉన్న దివ్యాంగులందరూ సంసిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు తాలుకా నాయకులు యు వీరేష్ ఎస్ వెంకటేష్ ఈ రాజశేఖర గౌడ్ వి నర్సింహులు దేవనకొండ ధోనీ బజారి గోనెగండ్ల మండల నాయకులు రంగన్న, బెలగల్ మండల నాయకులు రామదాస్ మల్లికార్జున రాజు పెద్దకడు బూరు కన్వీనర్ రామన్న రామాంజనేయులు మంత్రాలయం భీమేష్ వివిధ మండలాల వికలాంగులందరు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలకు పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ

### 4 దశలలో 5 లక్షల రూపాయలు లబ్ధిదారులకు అందజేత

### 4ఏళ్లలో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మించడమే లక్ష్యం

### దానవాయిగూడెం అభివృద్ధి కార్యక్రమాలలో మంత్రి పొంగులేటి



ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్4:

అర్హులైన పేదలకు పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. సోమవారం మంత్రి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పరిధి 59వ డివిజన్ దానవాయిగూడెంలో పర్యటించి ఎస్.డి.ఆర్.ఎఫ్. నిధులు రూ. 25 లక్షలతో చేపట్టిన సి.సి. కాల్వల నిర్మాణ పనులకు శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మీడియా ప్రతి నిధులతో మాట్లాడుతూ గడిచిన 10 సంవత్సరాలలో ఆనాటి ప్రభుత్వం పేదవాడికి ఇళ్ల అంశం ఎన్నికల సమయంలో మాత్రమే ఊహాజనిత చిత్రాలు మీడియాలో చూపిస్తూ కాలం గడిపిందని, మార్పు కావాలని అది ఇందిరమ్మ రాజ్యంతోనే సాధ్యమని ప్రజలు ప్రజా ప్రభుత్వం ఎన్నుకొని 11 నెలలు కావ స్తుందని అన్నారు. గతంలో కాంగ్రెస్ పరిపాలించిన సమ యంలో ఉమ్మడి రాష్ట్రంలోని తెలంగాణ పది జిల్లాల పరిధిలో 19 లక్షల 56 వేల ఇళ్లను వైఎస్ఆర్ చేతుల మీదుగా పేదలకు కట్టి ఇవ్వడం జరిగిందని, అదే విధంగా నేడు పార్టీలకు, కులా లకు, మతాలకు అతీతంగా ప్రతి గ్రామంలో బహు పేదవారికి గ్రామసభల ద్వారా పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్లను కేటాయిస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లను మహిళల పేరిట మంజూరు చేస్తామని, 400 చదరపు అడుగులతో ఇల్లు నిర్మిస్తామని అన్నారు. ప్రభుత్వ సహాయాన్ని నాలుగు దశలలో పునాది వేసినప్పుడు లక్ష రూపాయలు , లెంటల్ లెవెల్ లో లక్షా 25 వేల రూపాయలు, స్లాబ్ దగ్గర ఒక లక్షా 75 వేలు, గృహప్రవేశం సమయానికి మరో లక్ష రూపాయలు లబ్ధిదారు లకు నేరుగా అందించడం జరుగుతుందని అన్నారు. ఇంది రమ్మ ఇళ్లకు గ్రీన్ ఛానల్ ద్వారా నిధుల విడుదల ఉంటుందని, నవంబర్ నెలాఖరు నాటికి అర్హుల జాబితా తయారు చేయడం జరుగుతుందని, రాబోయే నాలుగు సంవత్సరాలలో 20 లక్షల ఇళ్లకు తగ్గకుండా నిర్మించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. సాంకేతికతను వినియోగిస్తూ ప్రత్యేక యాప్ ద్వారా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని పర్యవేక్షిస్తామని అన్నారు. నవంబర్ 20 తరువాత గ్రామసభల ద్వారా ఇంది రమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారం భిస్తుందని, అదే విధంగా గతంలో ప్రారంభించి పూర్తి కాని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి కరెంటు, త్రాగునీరు, వంటి మౌళిక వసతులు కల్పించి లబ్ధిదా రులకు కేటాయిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో నర్సింహా రావు, మునిసిపల్ కార్పొరేషన్ ఇఇ కృష్ణలాల్, డిఇ మాధవి దేవి, ఏఇ కుమారస్వామి, శానిటరీ సూపర్వైజర్ సాంబయ్య, ప్రజాప్రతినిధులు, అధికారులు, పాల్గొన్నారు.

## గ్రంథాలయాల పాత్ర పోషించేది పాత్రికేయుల ప్రపంచం

నీలగిరి వార్త:మెదక్ జిల్లా ప్రతినిధి:నవంబర్ 04:



సమాజాన్ని చైతన్య పరచాలి, సమాజంలో మార్పు తీసుకురా వాలి,గ్రంథాలయాలు ఎంత ప్రధాన పాత్ర పోషించిందో ఆ గ్రంథాలయాలకు స్ఫూర్తిని చ్చింది.సమాజాన్ని చైతన్య పరిచే దిశగా ముందుకు తీసుకెళ్లింది.పాత్రికేయుల ప్రపంచం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు దామోదర్ రాజనర్సింహ అన్నారు. సోమవారం రోజు మెదక్ జిల్లా పర్యటనలో భాగంగా గ్రంధాల య చైర్మన్ ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు దామోదర్ రాజనర్సింహ, నూతన గ్రంథాలయ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి,మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు,జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్,మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి,జిల్లా గ్రంథాలయ కార్యదర్శి వంశీకృష్ణ,నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి,డిసిసి అధ్యక్షులు ఆంజనేయ గౌడ్,డి పి సి కార్యదర్శి సుప్రభాత రావు, సంబంధిత అధికారులతో కలిసితో కలిసి మంత్రివర్యులు ముఖ్య అతిథులుగా హాజర య్యారు.ముందుగా గ్రంథాల య చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి మంత్రివర్యులు సమక్షంలో పదవీ బాధ్యతలు చేపట్టారు. పుష్పగుచ్ఛాలతో శాలువాలతో మంత్రివర్యులు శాసనసభ్యులు ఇతర ప్రజాప్రతినిధులు గ్రంథాలయ చైర్మన్ గా బాధ్యతలు స్వీక రించిన చిలుముల సుహాసిని రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు దామోదర్ రాజనర్సింహ నూతనంగా గ్రంధాలయ చైర్మన్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన చిలుముల సుహాసిని రెడ్డి ముఖ్యమంత్రి, మంత్రివర్యులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరు విద్యావంతులు కావడానికి విద్యావంతమైన సమాజానికి ప్రధాన పాత్ర పోషించేది లైబ్రరీ లేనని చెప్పారు. మన లైబ్రరీని మన సరస్వతీ మాత అని గౌరవించాలన్నారు.మెదక్ జిల్లా లైబ్రరీ అభివృద్ధిలో తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధికి మంత్రివర్యులు సలహాలు సూచనలతో ప్రభుత్వం తరపున అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మంత్రి వర్యులు వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు,ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచుల ముందస్తు అరెస్టు





**జహీరాబాద్ నీలగిరి వార్త 04:**
సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులను చెల్లించాలని రాష్ట్ర సర్పంచ్ ల జేఏసీ పిలుపు మేరకు చలో హైదరాబాద్ పోరు బాటకు బయలుదేరుతున్న జహీరాబాద్ మండల తాజా మాజి సర్పంచ్ లను ఎక్కడికక్కడ పోలీస్ లు అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సంధర్బంగా జహీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ మాట్లాడుతూ గ్రామంలో , గ్రామ ప్రథమ పౌరులుగా ఉన్న సర్పంచ్ లను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం తగదని, పెండింగ్ లో ఉన్న సర్పంచుల బిల్లులను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో తాజా మాజి సర్పంచ్ లు చిన్నా రెడ్డి, విజయ్, అబ్రహం, కరణ్ రాజ్, జగన్ మోహన్, రాజు, శెట్టి రాథోడ్, రమేష్, తుంకుంట రాజు,పర్వేజ్ పాల్గొన్నారు.

## ఎల్లమ్మ జాతరకు చర్చి నిర్మాణానికి ఆర్థిక సాయం





**నీలగిరి వార్త జిన్నారం**
మాదారంలో గ్రామంలో ఎల్లమ్మ జాతరకు 10000, చర్చి నిర్మాణం ప్రధాన ద్వారాల నిమిత్తం 35000 ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో కలాల్ రాజు గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు, మంత్రి చంద్రయ్య, రాజేందర్ సింగ్, కుమార్, రామకృష్ణ, సుదర్శన్, రాజు, బజరంగ్ సింగ్, లక్ష్మణ్ యాదవ్,బడుగు రాజు, నగేష్, కృష్ణ, మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటింటి కుటుంబ సర్వేపై ముస్లిం యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం





**జహీరాబాద్ నీలగిరి వార్త 04:**
తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా నవంబర్ 6 నుంచి ఇంటింటి కుటుంబ సర్వేకు అధికార యంత్రాంగం కసరత్తు పూర్తి చేసింది. ఈ సర్వేలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, కుల, రాజకీయ సమాచారం సేకరించనున్నారు. దీనిలో భాగంగా జహీరాబాద్ పట్టణములో సోమవారం జహీరాబాద్ ముస్లిం యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సర్వే చేసే ఎన్యుమరేటర్ ఇంటికి వచ్చినప్పుడు ఎలాంటి ప్రశ్నలు అడుగుతారు? ఏ పత్రాలు దగ్గర పెట్టుకోవాలి? ఏం సమాధానం చెప్పాలి అనే దానిపై ముస్లింలకు అవగాహన కల్పించడానిపై చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం చెప్పట్టనున్న ఈ సర్వేలో ప్రతి ఒక్కరు పాల్గొని తమ పూర్తి సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అలాగే ముందు జాగ్రత్తగా ప్రతి ఒక్కరు తమ తమ ఆధార్ కార్డులు, రైతులైతే అదనంగా ధరణి పాస్ పుస్తకాలు దగ్గర ఉంచుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జహీరాబాద్ ముస్లిం యాక్షన్ కమిటీ సభ్యులు, మత పెద్దలు, వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు, మేధావులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ భారత రాష్ట్రపతి జాతీయస్థాయి ఐకాన్ అవార్డు 2024 ప్రధానం







**నీలగిరి దినపత్రిక జిన్నారం :**
శ్రీ లంబోదర కల్చరల్ అకాడమీ రాజన్న సిరిసిల్ల మరియు హైదరాబాద్ తెలంగాణ వారి ఆధ్వర్యంలో, త్యాగరాయ గానసభ, చిక్కడపల్లి, హైదరాబాద్. లో నిర్వహించిన మిస్లైల్ మ్యాన్ భారత మాజీ రాష్ట్రపతి డా,, ఏపీజే అబ్దుల్ కలాం 93వ జయంతిని పురస్కరించుకుని సమాజంలోని వివిధ వర్గాల ప్రజలకు వివిధ రకాల సేవలు చేస్తున్న సురేందర్ గౌడ్ (మాజీ) సర్పంచ్ గ్రామపంచాయతీ మాదారం, దళి తరత్న డా,, ఏర్పుల శ్రీనివాస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు: ఆల్ ఇండియా సమత సైనిక్ దళ్, (జిన్నారం) గ్రామం. దళిత రత్న కె.అంబదాస్ రాష్ట్ర నిర్మాణ కార్యదర్శి: ఆల్ ఇండియా సమత సైనిక్ దళ్, (మాదారం) గ్రామం. కైతలాపురం రాములు తెలంగాణ గురుకుల పాఠశాల పేరెంట్స్ కమిటీ రాష్ట్ర నాయకులు, (బీరంగుడ) గ్రామం. ఈ నలుగురికి జాతీయస్థాయి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఐకాన్ అవార్డు 2024 అవార్డులకు ఎంపిక చేసిన అంతర్జాతీయ కళాకారులు, ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డు హోల్డర్, డినోషనల్ మరియు స్పిరిచ్యువల్ బుక్ ఆఫ్ రికార్డు హోల్డర్, భారత బుక్ ఆఫ్ రికార్డు హోల్డర్, ఆస్కార్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ హోల్డర్, శ్రీ లంబోదర కల్చరల్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు: నాట్య విజ్ఞాన్ డా,, కళా అశోక్ నక్క, నాట్య మయూరి శ్రీమతి కే.భవాని రవికుమార్ ఫౌండర్ ఆఫ్ శ్రీ భవాని కూచిపూడి నర్తనశాల, బీరంగూడ. మాజీ అదనపు కలెక్టర్ సిసి పి.నర్సయ్య, ఘంటసాల పవన్ కుమార్, ముచింతల్ చిన్న జీయర్ స్వామి ఆస్తాన నాట్యచార్యులు. శ్రీమతి యండమూరి తులసి, నాట్య అకాడమీ. డా,, శ్రావణి వేదాంత డాన్స్ ఇనిస్టిట్యూట్ వారి చేతుల మీదుగా అవార్డులను ప్రధానం చేయడం జరిగింది. అవార్డు గ్రహీతలు మాట్లాడుతూ... సమాజంలో మేం చేస్తున్న సేవలను గుర్తించి మమ్మల్ని సమాజానికి పరిచయం చేస్తూ మాకు భారత మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం అవార్డులకు ఎంపిక చేసిన శ్రీ లంబోదర కల్చరల్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు: డా,, కళా అశోక్ నక్క గారికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ అవార్డు ద్వారా మా మీద సమాజసేవ చేసే బాధ్యత మరింత పెరిగిందని ఇంకా ముందు ముందు ఎక్కువ కార్యక్రమాలు చేపడతామని అన్నారు.

## ఆల్ఫ్ కంపనీలో సిఐటియు జెండా ఆవిష్కరణ



**- కార్మికుల సమస్యల పరిష్కారం, హక్కుల కోసం సీఐటీయూ నిరంతర పోరాటం**

**- సిఐటియులో చేరిన బి ఎం ఎస్ ఆక్టివ్ యూనియన్ నాయకులు**

**జహీరాబాద్ నీలగిరి వార్త 04:**
సీఐటీయూ ద్వారానే కార్మికులకు మెరుగైన వేతన ఒప్పందాలు సాధ్యమని, అల్ఫ్‌లో కూడా సీఐటీయూ ను గెలిపిస్తే బ్రహ్మాండమైన వేతన ఒప్పందం చేస్తామని సిఐటియు జిల్లా అధ్యక్షులు బీరం మల్లేష్ అన్నారు. సోమవారం జహీరాబాద్ బూచినెల్లి ఇండస్ట్రియల్ ప్రాంతంలోని ఆల్ఫ్ పరిశ్రమలో సిఐటియు జెండాను సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బీరం మల్లేశ్ ఆవిష్కరించారు. అనంతరం బి ఎం ఎస్ ఆక్టివ్ యూనియన్ నాయకులు కార్యకర్తలు సీఐటీయూ లో చేరారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బీరం మల్లేష్ మాట్లాడుతూ కార్మికుల హక్కులు, సమస్యల పరిష్కారం కోసం, మెరుగైన వేతన ఒప్పందాల కోసం సీఐటీయూ నికరంగా పోరాడి నిలబడుతుందని అన్నారు. అనేక సౌకర్యాలు, చట్టాల పరిరక్షణకు ఉద్యమాలు చేయడమే కాకుండా కర్మికులకు బ్రహ్మాండమైన వేతన ఒప్పందాలను కూడా చేసేది, చేస్తుంది సీఐటీయూ నే అని అన్నారు. ఆల్ఫ్ లో కూడా రాబోయే ఎన్నికల్లో సీఐటీయూ ను గెలిపించాలని అన్ని రకాల సమస్యల పరిష్కారం, బ్రహ్మాండమైన వేతన ఒప్పందం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జహీరాబాద్ క్లస్టర్ కన్వీనర్ ఎస్.మహిపాల్, మహేంద్ర అండ్ మహేంద్ర వివిధ పరిశ్రమల ప్రధాన కార్యదర్శులు, నాయకులు పి.రాజిరెడ్డి, సందీప్ రెడ్డి, రవి, బాబు, జబ్బార్, ప్రభాకర్, ఇస్మాయిల్, వహోబుద్దిన్, బస్వరాజు, ఆర్. రాములు, మల్లేశ్, సి ఎచ్.ప్రభాకర్, జి.రాములు, తదితరులు పాల్గొన్నారు.



## పెండింగ్ పీఫ్, ఈఎస్ఐ వెంటనే జమచేయాలి




**పీఫ్ విత్ డ్రాల్ సమస్యను పరిష్కరించాలి**

**సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్, ఆర్డీవో ఆఫీస్ ముందు ధర్నా, వినతి**

**జహీరాబాద్ నీలగిరి వార్త 04:**
జహీరాబాద్ మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుల పెండింగ్ పిఎఫ్, ఈఎస్ఐ డబ్బులను వెంటనే జమచేయాలని, పీఎఫ్ విత్ డ్రా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్, ఆర్డీవో ఆఫీస్ ముందు సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్ మాట్లాడుతూ గత అనేక సందర్భాల్లో పి ఎఫ్ విత్ డ్రా సమస్యపై ఆందోళన నిర్వహించిన పరిష్కరించకుండా, డబ్బుల్ని జమ చేయకుండా నిలక్షంగా వ్యవహరించడం సరిింది కాదని, తక్షణమే పెండింగ్లో ఉన్న పీఎఫ్, ఈఎస్ఐ డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం అయ్యే వరకు ఈ ఆందోళన కొనసాగుతుందని అన్నారు. తక్షణమే అధికారులు స్పందించి సమస్యను పరిష్కారం చెయ్యాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ (సీఐటీయూ)నాయకులు కామయ్య, శ్రీనివాస్, యశోద, మోహన్, చంటి, కాంతమ్మ, నాగమ్మ, తదితరులు పాల్గొన్నారు.




## సర్పంచ్‌ల అరెస్ట్ పోలీస్ స్టేషన్‌కు తరలింపు




**జహీరాబాద్ నీలగిరి వార్త 04:**
జహీరాబాద్ సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులను చెల్లించాలని రాష్ట్ర సర్పంచ్ ల జేఏసీ పిలుపుమేరకు చలో హైదరాబాద్ పోరు బాటకు బయలుదేరుతున్న న్యాల్కల్ మండలంలోని తాజా మాజీ వివిధ గ్రామాల సర్పంచ్ లను పోలీస్ లు ఎక్కడికక్కడ అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ కార్యక్రమం లో న్యాల్కల్ మండల్ సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు రవి కుమార్, ప్రధాన కార్యదర్శి జట్గొండ మారుతి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్‌లను అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

**టి ఎస్ ఎస్ సి సి డి సి మాజీ చెర్మన్ వై.నరోత్తం**



**జహీరాబాద్ నీలగిరి వార్త 04:**
తాజా మాజీ సర్పంచ్ లు వారి పదవి కాలం లో గ్రామంలో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించి పెండింగ్ బిల్లుల కొరకు చలో హైదరాబాద్ వెళ్తున్న మాజీ సర్పంచ్ లను ప్రభుత్వం పోలీసులతో అడ్డుకోవడం వారిని అక్రమంగా అరెస్ట్ చేయడం సరైంది కాదు వారి అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని టి ఎస్ ఎస్ సి సి డి సి మాజీ చెర్మన్ వై.నరోత్తం తెలిపారు.

## మద్యానికి బానిసై వ్యక్తి మృతి



**భీమదేవరపల్లి మండల్ నీలగిరి వార్త న్యూస్:**
హనుమకొండ జిల్లా భీమాదేవరపల్లి మండలం గట్ల నర్సింగాపూర్ కు చెందిన కూన పోచయ్య వ్యక్తి గత 25 సంవత్సరాల నుండి ముల్కనూర్ లో కట్టే మిషన్లు పనిచేస్తూ జీవనాన్ని సాగించేవాడని ఈ మధ్యకాలంలోనే మద్యానికి బానిసై అవడంతో సోమవారం రోజున ముల్కనూర్ బస్టాండ్‌లో మృతి చెందినట్లు అతని భార్య రేణుక తెలిపారు మృతుడికి ఇద్దరు కుమార్తెలు శృతిక ఉన్నారు.

## మాజీ సర్పంచులను అక్రమంగా నిర్బంధించడం అప్రజాస్వామికం

**జహీరాబాద్ నీలగిరి వార్త 04:**



జహీరాబాద్ సర్పంచుల పెండింగ్ బిల్లు విడుదల చేయా లని చలో హైదరాబాద్ పోరు బాట వెళ్తున్న వివిధ గ్రామాల మాజీ సర్పంచుల అక్రమ నిర్భంధాలను, అరెస్టులను జహీరాబాద్ శాసనసభ్యులు కొణింటి మాణిక్ రావు తీవ్రంగా ఖండించారు. సీఎం ను కలసి వినతి పత్రం ఇవ్వాలని హైదరాబాద్ వస్తున్న సర్పంచుల అరెస్టు చేయడం అప్రజాస్వామికమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అక్రమంగా నిర్బంధించిన, అరెస్టులు చేసిన మాజీ సర్పంచులను వెంటనే విడుదల చేయాలని, పెండింగ్ బిల్లులను తక్షణం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.

## ఓపెన్ డిగ్రీ పరీక్ష వ్రాయడానికి వచ్చిన మహిళను,బైక్ పై వచ్చిన చైతన్య అనే వ్యక్తి కత్తితో దాడి



**నీలగిరి వార్త: మెదక్ జిల్లా ప్రతినిధి:నవంబర్ 04:**



మెదక్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద అవులసుల పల్లి గ్రామానికి చెందిన దివ్య కృప తండ్రి నరేందర్ ఓపెన్ డిగ్రీ పరీక్ష గురుంచి రాగా హైదరాబాద్ కి చెందిన చైతన్య అనే వ్యక్తి బైక్ పై వచ్చి తన ప్రేమను ఒప్పుకోవడం లేదనే కోపంతో ఆమెపై కత్తితో దాడి చేయగా కుడి చేతి మణికట్టు వద్ద గాయమై తీవ్ర రక్త స్రావం జరిగింది. బాదితురాలి అన్నయ్య సాతెల్లి దుర్గేష్ తండ్రి సిద్దిరాములు ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేయడం జరిగింది. నేరస్తుని పట్టుకోవడం కోసం ఐ డి పార్టీ ని ఏర్పాటు చేసి హైదరాబాద్ కి పంపడం జరిగింది.

## ఉమ్మడి నల్గొండ జిల్లామహాసభకు బయలుదేరిన ఎమ్మార్పీఎస్ నాయకులు






**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: నవంబర్ 4**

మునగాల:తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎస్సీ వర్గీకరణకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని నిండు అసెంబ్లీలో మాట్లాడి నేడు ఉద్యోగాల భర్తీ తో పాటు గ్రూప్ వన్ ఎగ్జామ్స్ మరియు ఇతర నోటిఫికేషన్ లను జారీ చేస్తూ కమిటీల పేరుతో కాలయాపన చేస్తూ మాదిగ,ఉపకులాల విద్యార్థి,నిరుద్యోగ యువతను మోసం చేయడాన్ని ఖండిస్తూనల్లగొండ జిల్లా కేంద్రంలో(జె.బీ.ఎస్.) గార్డెన్‌లో ముఖ్య అతిథులుగా మహాజన నేత మందకృష్ణ మాదిగ గారు విచ్చేస్తున్న ఉమ్మడి జిల్లా సదస్సు కార్యక్రమానికి మునగాల మండల పరిధి నుండి పెద్ద ఎత్తున బయలుదేరిన,ఎం.ఎస్.పి. జిల్లాప్రధానకార్యదర్శి కొత్తపల్లి అంజయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ, ఎం.ఎస్.పి మునగాల మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీను మాదిగ,విజయరాఘుపురంగ్రామశాఖఅధ్యక్షులు కొత్తపల్లి వెంకటేశ్వర్లు మాదిగ, ఉపాధ్యక్షులు సోమపంగు వినోద్, ప్రధానకార్యదర్శి రెమిడాల రాజేష్, ప్రచారకార్యదర్శి రెమిడాల రవితేజ, కత్తి వేణు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు రెమిడాల లింగయ్య, కత్తి కోటయ్య, బరాఖాత్ గూడెం, గ్రామ శాఖఅధ్యక్షులు గుడిపాటి కనకయ్య మాదిగ,ఆకుపాముల ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖనాయకులు తాళ్లపాక వీరబాబు, వెంకన్న, అర్జున్, నాగేంద్రబాబు, ఉదయ్, దావీదు, తదితరులు తరలి వెళ్ళినారు.

## ఎన్టీఆర్ కృష్ణ జిల్లాకార్మికశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ వాణి ప్రసన్నకు తప్పిన పెను ప్రమాదం



**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: నవంబర్ 4**

హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారి ఆకుపాముల వద్ద ముందు వెళ్తున్న కారును క్రాస్ చేయబోయి పొలాల్లోకి దూసుకెళ్లిన కారు,కారులో ఎన్టీఆర్ కృష్ణ జిల్లా కార్మిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ వాణి ప్రసన్న ఉన్నట్టుగా గుర్తించిన స్థానికులు .ప్రమాదం నుంచి బయటపడ్డ వాని ప్రసన్న, ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్న కార్మికశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ. హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు అడిగి తెలుసుకున్న కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**దేవరకొండ నీలగిరి వార్త**

ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షులు యడవల్లి వెంకటస్వామి పిలుపు మేరకు నేడు దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ వెనుకబడిన తరగతుల వసతి గృహములో ఎన్ఎస్ యుఐ జాతీయ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పానుగంటి శ్రీకాంత్ ముఖ్యమంత్రివర్యులు ఏనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళా సంక్షేమ గురుకులాలు, వసతి గృహాల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు ఇక నుండి ' ప్రజా పాలన ' లో నాణ్యమైన పౌష్టికాహారం అందనుంది అని అన్నారు. ఇందుకోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఇంటిని మరిపించేలా బలవర్ధకమైన ఆహారాన్ని అందించేందుకు కొత్త డైట్ ను సిద్ధం చేసింది అని అన్నారు. డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపు విద్యార్థులకు మరింత మేలు చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కుంభం మధు, యనమల రమేష్, యేకుల సురేష్, రామావత్ వంశీ, నవిన్, రాజు హాస్టల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు పట్టణంలో నీటి సరఫరాకు అంతరాయం

### పట్టణ ప్రజలు సహకరించాలి

### మున్సిపల్ కమిషనర్ సుదర్శన్

**దేవరకొండ నీలగిరి వార్త**



దేవరకొండ పట్టణమునకు నీటి సరఫరా జరిగే బాపూజీ నగర్ సంపు క్లీనింగ్ చేయడం జరుగుతుంది. కావున దేవరకొండ పట్టణమునకు . 05.11.2024 మంగళవారం రోజున నీటి సరఫరా జరగదు. కావున పట్టణ ప్రజలు గమనించి నీటిని పొదుపుగా వాడుకొనగలరు. మున్సిపల్ కమిషనర్ సుదర్శన్ తెలిపారు.

## కాంగ్రెస్ మైనార్టీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

### మహ్మద్ ఇలియాస్ పటేల్ బిఆర్ఎస్ జిల్లా నాయకులు

**దేవరకొండ నీలగిరి వార్త**




కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు మైనార్టీల కు ఇచ్చిన హామీలను అమలు చేయాలని బిఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు మహ్మద్ ఇలియాస్ పటేల్ పేర్కొన్నారు.ఆదివారం స్థానికంగా విడుదల చేసిన ఓ ప్రకటనలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మైనార్టీలకోసం ఇచ్చిన హామీలు విస్మరించిందన్నారు. ముఖ్యంగా రాష్ట్ర వ్యాప్తంగా మస్జిద్ లలో పనిచేసే 17 వేల మంది ఇమామ్ మౌజన్ ల వేతనాలు 5 వేల నుండి 15 వేల కు పెంచుతామని వాగ్దానం చేశారని అది అమల్లో లేదన్నారు. కనీసం గత %దీ=హా% ప్రభుత్వం ఇచ్చిన 5 వేల రూపాయల వేతనాలు కూడా 6 నెలలుగా ఇవ్వడం లేదన్నారు. అదేవిధంగా షాది ముబారక్ పథకం లో భాగంగా 1,1116 /–లతో పాటు తులం బంగారం ఇస్తామని వాగ్దానం చేసి నేటికి 11 నెలలు గడుస్తున్నా దిక్కు లేదన్నారు. మైనార్టీ యువతకు స్వయం ఉపాధి కోసం ప్రత్యేక కార్పొరేషన్ కేటాయించి సబ్సిడీ రుణాలు అందిస్తామని హామీ ఇచ్చారని అది పూర్తిగా తుంగలో తొక్కారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడంలో మైనార్టీల పాత్ర కీలకం అని ముఖ్యమంత్రి పలుమార్లు చెప్పి నేడు మైనార్టీలను అణగతొక్కుతున్నారని. కనీసం నామినేటెడ్ పదవులు కూడా మైనార్టీ లకు దక్కకపోవడం శోచనీయం అన్నారు. గత 10 యేండ్ల లో కర్ఫ్యూలు.. మత ఘర్షణలు లేని తెలంగాణలో..మళ్ళీ రాష్ట్రంలో అలాంటివి చూడడం దురదృష్టకరం అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గత 11 నెలల్లో 19 చోట్ల మత ఘర్షణలు జరిగాయని. శాంతి భద్రతలు లోపించాయని తెలిపారు.కనీసం రాష్ట్రంలో మైనార్టీల సమస్యలు వినేందుకు ఓ మంత్రి కూడా లేకపోవడం విడ్డురంగా ఉందని మైనార్టీ గురుకులాల్లో విద్యార్థులకు పెట్టె ఆహార నాణ్యత పూర్తిగా లోపించిందని దానిపై శ్రద్ధ చూపి గురుకులాల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. రంజాన్.. బక్రీద్ పండుగలకు ఇచ్చే ప్రత్యేక ప్యాకేజీ మాయమైందన్నారు.

## క్రీస్తు బోధనలు సర్వ మానవాళికి మార్గదర్శకాలు

- సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 9వ వార్డులో లుర్తూ మాత మందిరంను ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్
- ముఖ్య అతిథిగా హాజరైన నల్లగొండ పీఠాధిపతులు మహా గణ శ్రీ శ్రీ శ్రీ కరణం ధమన్ కుమార్



**నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:–**

ఏసుక్రీస్తు బోధనలు సర్వ మానవాళికి మార్గదర్శకాలని సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్ అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తొమ్మిదవ వార్డులో మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి నిధులు 4 లక్షలతో పాటు దాతల సహకారంతో నిర్మించిన లూర్తూ మాత మందిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. ముఖ్య అతిథిగా హాజరైన నల్లగొండ పీఠాధిపతులు మహా గణ శ్రీ శ్రీ శ్రీ కరణం ధమన్ కుమార్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు మానవాళికి చేసిన సందేశాలు ఆచరణీయమని అన్నారు. మానవులు ప్రతి ఒక్కరు ఇతరుల పట్ల ప్రేమతో ఉండాలని ఆకాంక్షించారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో 9వ వార్డులో లూర్తు మాత మందిరాన్ని పెద్ద ఎత్తుగా నిర్మించుకోవడం పట్ల భక్తులకు క్రీస్తు పట్ల ఉన్న విశ్వాసం అర్థమవుతుందన్నారు. క్రైస్తవ భక్తులు విశ్వాసులు ఈ మందిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్ దంపతుల ఆధ్వర్యంలో విశ్వాసులకు క్రైస్తవ భక్తులకు విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో లూర్తు మాత మందిర చర్చి పాస్టర్ మరియన్న, సెంటినరీ బాప్టిస్ట్ చర్చి ఫాధర్ డాక్టర్ ఎం ప్రభుదాస్, ఆయా చర్చల పాస్టర్లు, విశ్వాసులు, క్రైస్తవ భక్తులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సూర్యాపేట సన్ డివిజన్ పోలీస్ అధికారి డిఎస్పి కార్యాలయం ప్రారంభం

**నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:–**



సూర్యాపేట జిల్లా కేంద్రం నందు నిర్మించిన సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయం డిఎస్పి ఆఫీసును, నివాస గృహాన్ని సోమవారం నాడు రాష్ట్ర పౌరసరఫరాల, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యాలయాన్ని 70 లక్షల పోలీస్ హౌజింగ్ నిధులు, 20 లక్షల పంచాయితిరాజ్ శాఖా నిధుల నుండి నిర్మించారు. డిఎస్పి కార్యాలయాన్ని ప్రారంభించడం చాలా సంతోషకరమైన విషయమని మంత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పోలీస్ శాఖ క్రమశిక్షణ కలిగిన శాఖ అని వృత్తి నిర్వహణలో ఎంతోమందికి సేవలు చేయడంలో పోలీస్ వారు ముందుంటున్నారని కొనియాడారు. సమాజంలో శాంతిభద్రతల రక్షణలో పోలీసు సిబ్బంది పగలు రాత్రి తేడా లేకుండా 24 గంటలు శ్రమిస్తున్నారని రాష్ట్ర పోలీసు సిబ్బందికి అభినందనలు తెలియజేశారు. దేశంలోనే తెలంగాణ పోలీసు ప్రథమ స్థానంలో ఉన్నదని అన్నారు. రాష్ట్రంలో పోలీస్ శాఖకు అవసరమైన మౌలిక సదుపాయాలని ఏర్పాటు చేయడంలో నిధులు మంజూరు చేయడానికి ముఖ్యమంత్రి తో మాట్లాడి కృషి చేస్తానని తెలిపారు. సూర్యాపేట జిల్లాలో నూతనంగా ఏర్పడిన పోలీస్ స్టేషన్లు అనంతగిరి, చింతలపాలెం, పాలకీడు, మద్దిరాల, నాగారం పోలీస్ స్టేషన్లకు నూతన భవనాలు నిర్మించడానికి నిధులు మంజూరు చేస్తామని అన్నారు. రాష్ట్రంలో పోలీస్ భవనాల నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర పోలీసు హౌజింగ్ సొసైటి కృషి చేస్తున్నది అని తెలిపారు. పోలీస్ హౌసింగ్ సొసైటీ ఉత్తమంగా పనిచేయడానికి ఆర్థిక సదుపాయాలు కల్పించడానికి నిధులు ఇప్పిస్తామని తెలిపారు. సర్వమత ప్రార్థనలు నిర్వహించి నూతన కార్యాలయం నందు డిఎస్పి రవిని చైర్ నందు కూర్చోబెట్టి పుష్పగుచ్ఛం ఇచ్చి మంత్రి, అధికారులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం నందు తుంగతుర్తి ఎమ్మెల్యే సామెల్, మల్టీజోన్ 2 ఐజి సత్యనారాయణ ఐపీఎస్, పోలీస్ హౌసింగ్ ఐజి రమేష్ రెడ్డి ఐపీఎస్, జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవార్ ఐఏఎస్ , జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ , అదనపు ఎస్పీ లు నాగేశ్వరరావు, జనార్ధన్ రెడ్డి, డీఎస్పీ లు రవి, శ్రీధర్ రెడ్డి, సూర్యాపేట పబ్లిక్ క్లబ్ సెక్రటరీ వేణారెడ్డి, సూర్యాపేట డివిజన్ సిఐ లు, ఎస్ ఐ లు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో కొనసాగుతున్న కార్తీక దీపోత్సవం

- నెలరోజులపాటు దేవాలయంలో కార్తీక పూజలు
- భక్తుల గోత్రనామాలతో అర్చనలు
- వైభవపేతంగా దీపోత్సవం
- పెద్ద ఎత్తున హాజరవుతున్న దంపతులు మహిళలు భక్తులు
- దీపోత్సవంలో పాల్గొని విజయవంతం చేయాలి
- దేవాలయ అధ్యక్షులు వనం జగదీశ్వర్ సుజాత



**దేవరకొండ నీలగిరి వార్త**

కార్తీక మాసం పురస్కరించుకొని దేవరకొండ పట్టణంలోని శ్రీశ్రీశ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో కార్తీకమాస ఆకాశ దీపోత్సవ కార్యక్రమం సోమవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు వనం జగదీశ్వర్ మాట్లాడుతూ కన్నుల పండుగగా భక్తుల సమక్షంలో దీప కాంతులతో భక్తుల ఆరాధనతో కొనసాగిందని ఆయన పేర్కొన్నారు ప్రతిరోజు సాయంకాలం ఆరు గంటల 30 నిమిషాలకు ఆకాశ దీప కార్యక్రమం నిర్వహిస్తున్నామని ప్రతిరోజు ఉదయం భక్తుల దంపతుల గోత్రనామాలతో అర్చనలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఆకాశ దీప కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో ఆకాశ దీప కార్యక్రమంలో పాల్గొన్న దంపతులు వనం శ్రీనివాసులు జ్యోతి రావిరాల రాజరత్నం అరుణలతోపాటు అధ్యక్షులు వనం జగదీశ్వర్ సుజాత, ముసిని అంజన్ , చేరిపెల్లి జయలక్ష్మి, చిలువేరు ముత్తమ్మ, ,పున్న వెంకటేష్ నేత, ప్రధాన అర్చకులు రవి, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ డిపోలో గ్రాండ్ హెల్త్ చాలెంజ్

- ఉద్యోగుల జీవిత భాగస్వాములకు వైద్య పరీక్షలు
- ఈనెల 2 నుండి ప్రారంభం
- 156 మందికి బీపీ షుగర్ ఈసీజీ ఇతర కంటి పరీక్షలు
- వైద్య పరీక్షలు సత్ఫలితాలు
- దేవరకొండ డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు





**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ ఆర్టీసీ డిపోలో గ్రాండ్ హెల్త్ చాలెంజ్ లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ఉద్యోగస్తుల జీవిత భాగస్వాములకు (భార్యలు), మహిళా ఉద్యోగులకు (భర్తలకు )వైద్య పరీక్షలు ఈనెల రెండు నుండి ప్రారంభించినట్లు దేవరకొండ ఆర్టీసీ డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు తెలిపారు. సోమవారం డిపోలో 156 మంది ఉద్యోగస్తుల భాగస్వాములు బీపీ షుగర్ కంటి ఈసీజీ దీర్ఘకాలిక సమస్యలపై వైద్య పరీక్షలు నిర్వహించి రిపోర్టులను అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ వైద్య పరీక్షలు ద్వారా ఖరీదైన వైద్యం సైతం అందుబాటులోకి వస్తుందని ఆర్టీసీ ఉద్యోగుల జీవిత భాగస్వాములు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డిపో మేనేజర్ పడాల సైదులు, ఎం ఎఫ్ సునీత ,ఆర్టీసీ ఉద్యోగులు రామ్ కోటి, పాండురంగ చారి, డి వి నారాయణ, ఆర్టీసీ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వనాథ ఆలయంలో ఘనంగా కార్తీక సోమవారం పూజలు



**నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:–**

పవిత్రమైన కార్తీక మాసంలో పరమశివుని పూజలు చేయడం ద్వారా భక్తులకు మహా శివుని ఆశీస్సులు లభిస్తాయని స్థానిక శ్రీ అన్నపూర్ణ సహిత విశ్వనాథ ఆలయ ప్రధాన అర్చకులు వలివేటి వీరభద్రశర్మ అన్నారు. కార్తీక మాసంలో తొలి సోమవారం సందర్భంగా శివాలయానికి భక్తులు తెల్లవారుజామున నాలుగు గంటలనుండి పెద్దసంఖ్యలో దేవాలయానికి వచ్చి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలలో పాల్గొన్నారని ఆయన తెలిపారు. హరహర మహాదేవ శంభో శంకర అంటూ భక్తులు పూజలు నిర్వహించారని తెలిపారు. కార్తీక మాసంలో ప్రతిరోజూ సాయంత్రం ఆలయం నందు ఆకాశదీపం వెలిగిస్తామని చెప్పారు. పరమశివునికి పూజలు చేయడం ద్వారా భక్తులు కోరిన కోర్కెలు నెరవేరుతాయని, కష్టాలు తొలగిపోతాయని ఆయన అన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలను ఆలయ ప్రధానఅర్చకులు వలివేటి వీరభద్ర శర్మ నిర్వహించారు. సహాయ అర్చకులు సాగర శర్మ పాల్గొన్నారు.

## దొడ్డి కొమరయ్య విగ్రహావిష్కరణకు మంత్రిని ఆహ్వానించిన కేవైసీ నాయకులు





**గట్టుప్పల్, నీలగిరి వార్తా ప్రతినిధి, నవంబర్ 4:**

తెలంగాణ రైతాంగ పోరాటంలో తొలి అమరుడైన దొడ్డి కొమరయ్య విగ్రహన్ని మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేశారు.ఈనెల 12న, చేపట్టే విగ్రహావిష్కరణ కార్యక్రమానికి హాజరుకావాలని ఆర్ అండ్ బి, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని సోమవారం హైదరాబాదులోని ఆయన నివాసంలో కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు కుండే వెంకటేష్ ఆధ్వర్యంలో కురుమ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా మంత్రిని కలిసి ఆహ్వానించారు. తప్పక వస్తానని మంత్రి వారికి హామీ ఇచ్చారని ఆ సంఘం నాయకులు తెలిపారు. అదేవిధంగా కురుమ యువ చైతన్య సమితి 5వ, వార్షికోత్సవ సభ పోస్టర్ ను మంత్రి తో కలిసి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఆహ్వానించిన వారిలో కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు గొరిగె నరసింహ, పీర్జాదిగూడ కార్పొరేటర్ కౌడి పోషయ్య, రంగారెడ్డి జిల్లా డిసిసి ప్రెసిడెంట్ కొత్త కురుమ శివకుమార్, కేవైసీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రావుల ఐలయ్య, ప్రధాన కార్యదర్శి బండారు శంకర్, మునుగోడు ఇంచార్జ్ మందుల సత్యం తదితరులు ఉన్నారు.

## పసివాడి ప్రాణం తీసిన స్కూల్ గేట్



**హయత్ నగర్ నీలగిరి వార్త (నవంబర్ 4):**

హయత్ నగర్ పట్టణ కేంద్రం లోని ప్రాధమిక పాఠశాలలో 1వ, తరగతి చదువుతున్న అజయ్,తరగతుల ముగిసిన తర్వాత స్కూల్ గేట్ తో ఆడుతుండాగా ఒకసారిగా గేట్ విరిగి ఆ బాబు పై పడడం తో అక్కడికక్కడే మృతి చెందాడని సమాచారం రావడం తో పోలీస్ అధికారులతో హుటా హుటిన ఘటన స్థలాన్ని పరిశీలించిన స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీనికి పూర్తి బాధ్యత విద్యాశాఖ అధికారులదే అని, పాఠశాల్లో కనీస మౌలిక వసతులు లేక ఇలా అనేకమైన ఘటనలు జరుగుతున్నాయని, కావున అధికారులు ఇప్పటికైనా ఇలాంటి ఘటనలు మళ్ళీ పునరావృతం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులకి తెలిపారు.



# సామూహిక కార్తీక దీపోత్సవం సందర్భంగా వైభవంగా సాంస్కృతిక కార్యక్రమాలు

### జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించిన ఆలయ ఈఓ కె.వినోద్ రెడ్డి



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ రాజన్న ఆలయంలో కార్తీక మాసం సందర్భంగా దేవాదాయ శాఖ ఆదేశాల మేరకు తేది 2వ నవంబర్ నుండి తేది 1వ డిసెంబర్ ఆదివారం వరకు సామూహిక కార్తీక దీపోత్సవం సందర్భంగా ఈరోజు రాజన్న ఆలయ కళావేదిక ప్రాంగణంలో ఈఓ కె వినోద్ రెడ్డి రాజన్న సిరిసిల్ల జిల్లా భాజపా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ తో కలసి జ్యోతిప్రజ్వలన చేసి సాంస్కృతిక కార్యక్రమాలను ప్రాంభించారు ఈ నేపథ్యంలో శ్రీమతి లత బృందం వారిచే భక్తి విభావరి గానం నిర్వహించారు సామూహిక కార్తీక దీపోత్సవం రాజన్న ఆలయంలో సామూహిక కార్తీక దీపోత్సవం కార్యక్రమంను సుహాసినీలచే సా 6:00 నుండి రాత్రి 8:00 ల వరకు నిర్వహించారు ఈ కార్యక్రమంలో స్థానాచారి అప్పాల భిమాశంకర్ ఏఈఓ గజ్వేల్లి రమేష్ బాబు ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సత్వర చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సత్వర చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం రోజున కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని ప్రజలు వారి సమస్యలపై ప్రజావాణిలో సమర్పించే అర్జీలను పరిశీలించి వారి పరిధిలోని సమస్యలను పరిష్కరించాలని, తన పరిధిలో లేని సమస్యలపై ఉన్నతాధికారులకు విన్నవించాలని సూచించారు. ఈ రోజు వివిధ శాఖలకు చెందిన (67) అర్జీలు రావడం జరిగాయని తెలిపారు. ప్రజావాణి అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ, ఇంటింటి సర్వే ఈ నెల 6 నుండి ప్రారంభించడం జరుగుతుందని, ఎన్యూమరేటర్ లకు పవర్ పాయింట్ ద్వారా మండల స్థాయిల్లో శిక్షణ నిర్వహించాలని అన్నారు. 10 శాతం మందిని అదనంగా ఎన్యుమరేటర్ లను నియమించుకోవాలని తెలిపారు. సర్వే చేసేందుకు కావలసిన స్టేషనరీ సామాగ్రి సమకూర్చాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కార్యక్రమంలో భాగంగా ప్రతీ మండలంలో మాడల్ ఇళ్లు నిర్మించాలని తెలిపారు. వరి ధాన్యం సేకరణలో భాగంగా మండల, డివిజన్ స్థాయి కమిటీలను ఏర్పాటుచేయాలని తెలిపారు. తహసీల్దార్ , నాయబ్ తహసీల్దార్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ లు ధాన్యం కొనుగులు కేంద్రాలను తనిఖీ చేయాలని తెలిపారు. ధాన్యం తేమ శాతం, తూకం, ధాన్యం రవాణా తదితర అంశాలను పరిశీలించాలని పేర్కొన్నారు. వివిధ పత్రికలలో ప్రచురితమైన ప్రతికూల వార్తలకు సంబంధిత అధికారులు రిజాయిన్డర్స్ సమర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి, వి.విక్టర్, ఆర్డీఓ రంగనాథ్ రావు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

సోమవారం రోజున కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని, అదనంగా హమాలీలను నియమించు కోవాలని అన్నారు. వరి ధాన్యం లో చెత్త లేకుండా జల్లెడ (ప్యాడి క్లీనర్) పెట్టాలని తెలిపారు. కొనుగోలు చేసే ముందు ధాన్యం తేమశాతం కొలవాలని తెలిపారు. ధాన్యం తూకంలో ఎలాంటి వ్యత్యాసం రాకుండా ప్రతీ బస్తా 40.600 కిలోలు తూకం వేయాలని అన్నారు. తూకం వేసిన బస్తాలను లారీల్లో నింపి కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రంగనాథ్ రావు, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ రాజేందర్, ఇన్చార్జి జిల్లా పౌర సరఫరాల అధికారి నరసింహా రావు, జిల్లా సహకార అధికారి రాం మోహన్, తహసీల్దార్ జనార్ధన్, రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# సీ.సీ.ఐ. కొనుగోలు కేంద్రాల్లోనే పత్తిని విక్రయించాలి

### పత్తి కొనుగోలు కేంద్రాల ప్రారంభంలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

### హాజరైన జిల్లా కలెక్టర్, ఆదనపు కలెక్టర్





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పత్తిని సిసిఐ కొనుగోలు కేంద్రాల్లోని విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని పత్తి రైతులు ఆర్థికంగా బలపడాలని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆకాంక్షించారు అర్బన్ మండలం నాంపల్లి సంకేపల్లి కోనరావు పేట మండలం సుద్దాలలో ఏర్పాటుచేసిన సి.సి.ఐ. పత్తి కొనుగోలు కేంద్రాలను ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అదన కలెక్టర్ ఖీమ్యా నాయక్ సోమవారం హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడారు. పత్తి రైతులు దళారులకు తమ పంటను విక్రయించవద్దని సూచించారు సిఎం రేవంత్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు జిల్లాలో ఇప్పటికే 200 పైగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని తెలిపారు. తేమ శాతం సరిగ్గా ఉన్న ధాన్యాన్ని సేకరిస్తున్నామని పేర్కొన్నారు. అలాగే ధాన్యం నిల్వలకు సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని ఆపేరల్ పార్క్ వద్దన్న గోదాములను పరిశీలించామని గుర్తు చేశారు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే దాదాపు రూ. 18 వేల కోట్ల రుణమాఫీ చేసిందని తెలిపారు రైతు భరోసా కూడా త్వరలోనే పంపిణీ చేయనున్నామని తెలిపారు. దీంతో రైతులకు తూకం విషయంలో అలాగే డబ్బుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఉండవని స్పష్టం చేశారు. అలాగే ఇల్లంతకుంట మండలంలో సిసిఐ ఆధ్వర్యంలో రెండు పత్తికొండ కేంద్రాలు ప్రారంభిస్తామని వెల్లడించారు ఈ సీజన్ ముగిసిన తర్వాత రైతుల పొలాలలోని మట్టి పరీక్షలు చేయించి దానికి అనుగుణంగా విత్తనాలు ఎంపిక ఎరువుల వాడకం త్వరలో చేయిస్తామని తెలిపారు.

# నిబంధనలకు టీజేఏ యూనియన్ నుండి సలహాలు పంపిద్దాం

### టీజేఏ ఫౌండర్ ఉప్పల లక్ష్మణ్





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్ట్ అక్రిడిటేషన్‌ల నిబంధనల తయారీకి ఒక కమిటీని వేసిందని, ఆ కమిటీ, కార్మిక శాఖ నుండి గుర్తింపు పొందిన యూనియన్లకు అభిప్రాయాలు, సూచనలు తెలియచేయాల్సిందిగా కోరిందని, అందులో టీజేఏ ను కోరినందువల్ల, టీజేఏ జర్నలిస్టులు ఎలాంటి నిబంధనలు వుంటే బాగుంటుందో అభిప్రాయాలు తెలియచేయవచ్చని టీజేఏ వ్యవస్థాపక అధ్యక్షుడు, ఎన్ యు జె(మాజీ) చైర్మన్, ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మాజీ సభ్యులు ఉప్పల లక్ష్మణ్ అన్నారు. సోమవారం సూర్యపేట్ జిల్లా హుజూర్ నగర్ అసెంబ్లీ నియోజక వర్గ కేంద్రంలో తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ (టీజేఏ)రాష్ట్ర కార్యవర్గ సమావేశంతో పాటు జిల్లా కార్యవర్గ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు రమణ రావు, సూర్యపేట్ జిల్లా అధ్యక్షులు సైదాల ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి అతిథిగా హాజరైన ఉప్పల లక్ష్మణ్ మాట్లాడుతూ టీజేఏ కి ఈ సారి అన్ని రాష్ట్ర ప్రభుత్వ కమిటిల్లో సభ్యత్వం వస్తుందన్న నమ్మకం ఉందన్నారు. ఇప్పటికే తమ సంఘం కార్మిక శాఖ గుర్తింపులో ఉందని అన్నారు. ఇప్పటికే టీజేఏ సిఎం రేవంత్ రెడ్డితో పాటు, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత శాఖలకు వినతి పత్రాలు అందించాము అన్నారు. ఎన్ యు జె(ఐ)కార్యదర్శి, టీజేఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేందర్ నాథ్ మాట్లాడుతూ అక్రిడిటేషన్ నిబంధనల కోసం ఏర్పాటు చేసిన కమిటీకి, టీజేఏ సభ్యులు వారి వారి అభిప్రాయాలు అందచేయాలని కోరారు. ఈ అభిప్రాయాలను కమిటీకి నివేధిస్తాం అన్నారు. ఈసారి జర్నలిస్ట్ లకు అక్రిడిడేషన్ ల జారిలో అర్హులకు అన్యాయం జరగకుండా ప్రభుత్వం ముందస్తుగా కమిటీ ఏర్పాటు చేసి, జర్నలిస్టుల, సంఘాల అభిప్రాయాలు పరిగణలోకి తీసుకోవడం అభినందనీయం అన్నారు. కమిటీ చేసే నియమ నిబంధనలు పారదర్శకంగా ఉండేలా రూపొందించాలన్నారు. జర్నలిస్ట్ లకు ఎక్కడ అన్యాయం జరిగినా సహించేది లేదన్నారు. అర్హులైన జర్నలిస్ట్‌లకు న్యాయంగా అందే ఇండ్ల స్థలాలు వచ్చేలా టీజేఏ ప్రయత్నిస్తుందన్నారు. టీజేఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతల నీలకంఠం మాట్లాడుతూ...కమిటీకి తప్పనిసరి ప్రతి జర్నలిస్ట్ తమ అభిప్రాయాలు తెలియచేయలన్నారు. జర్నలిస్ట్ లపై దాడులు జరగకుండా ప్రభుత్వం కఠిన చట్టాలు తేవాలన్నారు. టీజేఏ కోశాధికారి ఖాలీల్ అహ్మద్ మాట్లాడుతూ...చిన్న పత్రికల పెండింగ్ బిల్లులు అందించేలా యూనియన్ కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో సూర్యపేట్ జిల్లా అధ్యక్షులు సైదా, నల్గొండ జిల్లా అధ్యక్షులు వాసు, ఖమ్మం జిల్లా అధ్యక్షులు నాగస్వామీ మూడు జిల్లాలో జర్నలిస్ట్ సమస్యలు వివరించారు. ఎన్ యుజె(ఐ)మాజీ సభ్యులు మోహన్ యాదవ్, టీజేఏ సీనియర్లు ఖాసీం, గౌరీ, జిల్లాల టీజేఏ ప్రతినిధులు, రాష్ట్ర కార్యవర్గ ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మౌళిక సదుపాయాలు కల్పించాలి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:



ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మౌళిక సదుపాయాలు కల్పించాలని, రైతులకు అందుబాటులో ప్యాడి క్లీనర్స్, తదితర ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం రోజున తన క్యాంప్ కార్యాలయంలో పౌరసరఫరాలు, వ్యవసాయం, మార్కెటింగ్, గ్రామీణాభవృద్ధి, తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో 423 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, అన్ని కేంద్రాల్లో రైతుల కనీస సౌకర్యాలు కల్పించాలని అన్నారు. జిల్లాలో ఉన్న హార్వెస్టర్స్ తో పంటలు కోత చేసే సమయంలో డ్రైవర్స్ కు పలు జాగ్రత్తలు తెలియజేయాలని సూచించారు. జిల్లాలో పత్తి కొనుగోళ్లు ప్రారంభించాలని జిల్లా మార్కెటింగ్ అధికారిని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ రాజేందర్, ఇన్చార్జి జిల్లా పౌర సరఫరాల అధికారి నరసింహా రావు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, జిల్లా సహకార అధికారి రాం మోహన్, జిల్లా మార్కెటింగ్ అధికారిని రమ్య, ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తహసీల్దార్‌లు, పాల్గొన్నారు.

# మాకు ప్రాణహాని ఉందని న్యాయం చేయాలని ఫిర్యాదు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:



కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ప్రజావాణిలో పొరుగింటి ఆకుల నాగరాజు పై ఫిర్యాదు చేసిన సామల కవిత దామోదర్. కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని 36 వార్డులో సామల కవిత దామోదర్ కొత్తగా ఇంటి నిర్మాణం చేస్తున్నారు. ఇంటి పక్కన గల ఆకుల నాగరాజు అతని భార్య వారి ఇద్దరు కుమారులు దాడికి పాల్పడుతున్నారని ఆరోపించారు. 6 లక్షలు రూపాయలను ఇవ్వాలని ఆకుల నాగరాజు డిమాండ్ చేసారని అన్నారు. అందుకు నిరాకరించడంతో మమల్ని ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఇంటి పని చేసే మేస్త్రి లను బూతుమాటలతో తిట్టడం పట్ల ఎందుకు తిడుతున్నారని అడగడంతో తనపై ఆకుల నాగరాజు అతని కుటుంబ సభ్యులు నలుగురు తనపై దాడి చేశారని ఆరోపించారు. అందుకే ప్రజావాణి లో పిర్యాదు చేశాము అన్నారు. ఇల్లు నిర్మించినప్పటి నుండి ప్రతిరోజు కావాలని గొడవ చేస్తున్నాడని, డబ్బులు ఇవ్వకపోతే ఇంటి నిర్మాణం జరగకుండా చేస్తామని బెదిరిస్తున్నారని అన్నారు. నన్ను కాదని నువ్వు ఎక్కడికి వెళ్ళినా తిరిగి మళ్లీ నా దగ్గరికి రావాల్సిందేనని అంటున్నాడని వాపోయారు. మా దగ్గర మేము ప్లాట్ కోన్నటువంటి ఇంటి పేపర్లు ఉన్నాయని దాని ప్రకారమే మున్సిపల్ నుండి పర్మిషన్ తీసుకొని ఇల్లు కట్టుకోవడం జరుగుతుందని దయచేసి జిల్లా కలెక్టర్ అధికారులు తమకు న్యాయం చేయగలరని, నాగరాజు ఫ్యామిలీ ద్వారా మాకు ప్రాణహాని ఉందని మాకు న్యాయం చేయాలని కోరారు.

# వరదవెల్లిలో బోట్ సేవలు అందుబాటులోకి..

### కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝుతో కలిసి దత్తాత్రేయ స్వామి ఆలయ దర్శనం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం వరదవెల్లి లోని దత్తాత్రేయ స్వామి ఆలయానికి వెళ్లే భక్తులకు బోట్ సేవలు అందుబాటు లోకి తీసుకువచ్చామని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు బోయినిపల్లి మండలం వరదవెల్లి విచ్చేసిన కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి స్థానిక గ్రామ దేవత పోచమ్మ తల్లిని సోమవారం దర్శించుకున్నారు అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝాతో కలిసి బోట్ సేవలను ప్రారంభించారు జిల్లా కలెక్టర్ తోపాటు స్వయంగా బోట్‌లో వెళ్లి దత్తాత్రేయ స్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ బోట్ సేవలు అందుబాటులోకి రావడంవల్ల ప్రజలకు ఎంతో ఉప యోగంగా ఉంటుందని చెప్పారు. అందరూ దత్తాత్రేయ స్వామిని దర్శించు కోవడంతో పాటు ప్రతి ఒక్కరూ స్వామి ఉత్సవాల్లో సంతోషంగా పాల్గొనే అవకాశం లభించిందని పేర్కొన్నారు ఇక్కడ కార్యకర్తలు మోహన్ రాము పాల్గొన్నారు.

# చెస్ కాంపిటీషన్లో అండర్ 14 అండర్ 17 విభాగాల్లో వాగ్దేవి విద్యార్థులు




నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లాలో చెస్ కాంపిటీషన్లో అండర్ 14 అండర్ 17 విభాగాల్లో వేములవాడ పట్టణంలోని వాగ్దేవి హై స్కూల్ విద్యార్థులు పాల్గొనడం జరిగింది ఇందులో ద్వితీయ బహుమతులు గెలుచుకోవడం జరిగింది ఇందులో భాగంగా ఉమ్మడి జిల్లా కరీంనగర్ కు సెలెక్ట్ కావడం జరిగింది అని పరుశురాం తెలిపారు వాగ్దేవి విద్యార్థులు శ్రీహాస్య వైష్ణవి సాయి శ్రీగన్ ద్వితీయ బహుమతులు గెలుచుకోవడం జరిగింది. సాయి శ్రీ రాజ్ తృతీయ బహుమతి గెలుచుకోవడం జరిగింది అని రాజా నిఖిల్ లాస్య ఈ కాంపిటీషన్లో పాల్గొనడం జరిగింది అని ఇందుకుగాను ప్రిన్సిపల్ జి పరుశురాం కరస్పాండెంట్స బి శ్రీనివాస్ శ్రీనివాస చారి రామకృష్ణ మరియు పిఈటి మహేష్ ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు.

# గ్రంధాలయాలను సందర్శించిన జిల్లా గ్రంధాలయ చైర్మన్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి నియోజకవర్గంలోని కామారెడ్డి.బిబిపేట్ దోమకొండ. మాచారెడ్డి. భిక్నూర్ మండల కేంద్రాల్లోని గ్రంథాలయాలను సందర్శించిన నూతనంగా ఎన్నికైన జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ ఇలియాస్. ఈ సందర్భంగా జిల్లా గ్రంధాలయ చైర్మన్ మాట్లాడుతూ,నూతన గ్రంథాలయ భవనాలకు ఆధునికరించడానికి ప్రభుత్వంతో త్వరలో నిధులు మంజూరు చేయిస్తామన్నారు. ప్రతి గ్రంథాలయంలో అవసరమైన మేరకు స్టడీ మెటీరియల్స్ అందించే ప్రయత్నం చేస్తామన్నారు.చాలామంది దాతలు ముందుకు వస్తున్నారు వారి ద్వారా గ్రంథాలయాలకు ఎలాంటి లోటు రాకుండా చూస్తానని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా యూత్ అధ్యక్షులు మొహమ్మద్ ఇలియాస్ మాట్లాడుతూ, తన సొంత నిధులతో కామారెడ్డి నియోజకవర్గంలోని ప్రతి గ్రంథాలయానికి ఇంటర్నెట్ కలెక్షన్ తో పాటు వైఫై ని ఏర్పాటు చేస్తానన్నారు. ప్రతి గ్రంథాలయానికి తన వంతు విరాళంగా పదివేల రూపాయల చొప్పున అందించారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న నిరుద్యోగ అభ్యర్థులకు, సాహితీ వేత్తలకు గ్రంథాలయాలు అన్ని విధాలుగా ఉపయోగపడేలా తీర్చిదిద్దుతున్నట్లు పేర్కొన్నారు.రాజకీయాలకతీతంగా ప్రతి ఒక్కరూ, రిటైర్డ్ ఉద్యోగులు, రచయితలు, మేధావులు గ్రంథాలయాల అభివృద్ధికి సహకరించాలని కోరారు.ప్రతి గ్రంథాలయంలో మరుగుదొడ్లు మరియు తాత్కాలిక మౌలిక వసతులు వెంటనే షబ్బీర్ అలీ ఫౌండేషన్ ద్వారా సమకూర్చుతామన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం యువత భవిష్యత్తు కోసం స్కిల్ యూనివర్సిటీలు స్పోర్ట్స్ యూనివర్సిటీలు. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్. ఏర్పాటు చేస్తుందన్నారు. రాష్ట్రంలోనే కామారెడ్డి జిల్లాలోనీ అన్ని గ్రంథాలయాలను రోల్ మోడల్ గా తీర్చిదిద్ది నిరుద్యోగ యువతకు అవసరమయ్యే అన్ని స్టడీ మెటీరియల్స్ అందుబాటులో ఉండేలా ప్రయత్నం చేస్తామన్నారు.

# విద్యార్థులతో పూరీలు చేయిస్తున్న మహాత్మా గాంధీ జ్యోతిబాపులే పాఠశాల

### - ఎమ్మెల్యే ఆకస్మిక ఎంట్రీ..

### - ఎమ్మెల్యే ఏమన్నారంటే..?



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

టిఫిన్ కోసం...పిల్లలతో పూరీలు చేయిస్తారా, వాటిని చేసేందుకు వర్కర్స్ లేరా...? అంటూ కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి పాఠశాల సిబ్బందిపై ఫైరయ్యారు. ఆదివారం నాడు ఆయన భిక్కనూరు మండలం జంగంపల్లి, భిక్కనూరు సాంఘిక సంక్షేమ ఆశ్రమ పాఠశాలను ఆకస్మిక తనిఖీలు చేశారు. ముందు మహాత్మా గాంధీ జ్యోతి బాపులే పాఠశాల ను తనిఖీ చేశారు. చదువుకునే విద్యార్థులే పూరీలు తాల్చి, నూనెలో వేసి గోలియడాన్ని చూసి ఆశ్చర్య వ్యక్తం చేశారు. స్టాఫ్ లేరా అంటూ ప్రశ్నిస్తూనే, పిల్లలతో టిఫిన్లు చేయిస్తారా అంటూ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫుడ్ అయినా బాగా పెడుతున్నారా...? అంటూ విద్యార్థినులను ప్రశ్నించగా బాగానే పెడుతున్నారంటూ విద్యార్థులు పేర్కొన్నారు. అనంతరం పాఠశాల పరిసరాలను పరిశీలించి, అక్కడి నుంచి సాంఘిక సంక్షేమ ఆశ్రమ పాఠశాలను విజిట్ చేశారు. పాఠశాల పరిసరాలను పరిశీలించిన ఆయన మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా...? మౌలిక వసతులు కరెక్ట్ గా ఉన్నాయా లేవా అని ప్రశ్నించగా బాగానే ఉన్నాయంటూ ఆశ్రమ పాఠశాల విద్యార్థులు సమాధానమిచ్చారు. ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం పాఠశాలలోని వంటగది తో పాటు, పరిసరాల ను పరిశీలించారు. అక్కడి నుంచి బస్వాపూర్ లో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశానికి బయలుదేరి వెళ్లారు.

# అక్రమంగా తవ్వకాలు జరుపుతున్న జెసిబి సీజ్

- ట్రాక్టర్లపై చర్యలు తీసుకొని మైనింగ్ అధికారులు
- మైనింగ్ అధికారుల తీరుపై గుసగుసలు



**తిరుమలాయపాలెం/నవంబర్ 4/నీలగిరి వార్త:**
మట్టి అక్రమ తవ్వకాలు, అక్రమ రవాణాపై మంగళవారం మైనింగ్ గనులు,భూగర్భ శాఖ అధికారి ఏడి సాయినాథ్ ఆదేశాల మేరకు మైనింగ్ టెక్నికల్ అసిస్టెంట్ మహమ్మదాపురం గ్రామ రెవెన్యూలో మట్టి అక్రమ తవ్వకాలకు సంబంధించి దాడులు నిర్వహించారు. త్రవ్వకాలలో జె సి బి తో పాటు ట్రాక్టర్లను గుర్తించారు. వెంటనే జెసిబి సీజ్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కానీ జెసిబి తో పాటు ఉన్న ట్రాక్టర్లను వదిలేశారు. మైనింగ్ అధికారుల తీరుపై స్థానిక ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. జెసిబి పై కేసు నమోదు చేసి సంబంధితులనుపై తగిన చర్యలు చేపట్టే విధంగా పోలీసు వారికి చెప్పినట్లు వారు తెలియజేశారు. ప్రభుత్వ భూమిలో గాని, సొంత భూమిలో కానీ మట్టిని తరలించినట్లయితే మైనింగ్ అధికారుల నుండి పరిమిషన్ తీసుకోవాలని లేకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వారన్నారు.

**భూమి నాదంటూ..రైతు కటకం శ్రీనివాసులు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు.**
అక్రమంగా రైస్ మిల్లు కు తరలిస్తున్న మట్టి నా సొంత భూమిలోదని అంటూ రైస్ మిల్లు వ్యాపారిపై అతని సోదరుడు కటకం శ్రీనివాసులు జిల్లా కలెక్టర్కు ఫిర్యాదుచేసాడు. సర్వే నెంబర్ లు 146,147,156,157,లలో అతనికి వారసత్వంగా వచ్చినటువంటి భూమి ఉన్నదని ఇప్పటివరకు కూడా క్రయవిక్రయాలు జరపలేదని ప్రస్తుతం కోర్టులో కేసు నడుస్తుందని ఓస్. నెంబర్ 691/2022 సదర్ కోర్టులో పెండింగ్లో ఉన్నదని ఆయన పేర్కొన్నారు.

# ధాన్యం కొనుగోలు పకడ్బందీగా చేపట్టాలి

**రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలి**
**రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో గట్టి నిఘా పెట్టాలి**
**అధికారులతో సమీక్షించిన కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, నవంబర్4:**
జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని, ఏ దశలోనూ రైతులకు ఇబ్బందులు కలగకుండా అధికారులు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులతో ధాన్య కొనుగోలుపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, కొనుగోలు ధాన్య కేంద్రాలకు ధాన్యం రావడం మొదలైందని, అధికారులు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని అన్నారు. ఎక్కడా లేని విధంగా



సన్న రకాల ప్రోత్సాహానికి రూ. 500 బోనస్ ప్రభుత్వం ఇస్తుందని ఆయన అన్నారు. రాష్ట్ర సరిహద్దుల్లో 14 చెక్ పోస్టులను ఏర్పాటు చేసినట్లు, ప్రక్క రాష్ట్రాల నుండి ధాన్యం మన కొనుగోలు కేంద్రాలకు రాకుండా నిఘా పెట్టాలన్నారు. అధికారులు కేంద్రాల తనిఖీలు చేస్తూ ఉండాలన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారి రిజిష్టర్ తనిఖీలు చేయాలని, రైతు స్థానికులా అన్నది చూడాలని ఆయన అన్నారు. టార్పాలిన్లు వచ్చాయా, సరిపోను ఉన్నాయా అన్నది చూడాలన్నారు. ఎంతమంది రైతులు ఆ కేంద్రానికి ట్యాగ్ చేసింది చూసి, ఆ సంఖ్యకు 10 శాతం టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో 1077 టోల్ ఫ్రీ నెంబర్ ప్రదర్శించాలని, కొనుగోలు సమస్యలు, ఫిర్యాదులకు ఈ నెంబర్ కి కాల్ చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని, ఈ దిశగా విస్తృత ప్రచారం చేయాలని కలెక్టర్ అన్నారు. కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యం 24 గంటల్లోగా రవాణా అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఎక్కడ రవాణా లో ఇబ్బంది ఎదురైనా వెంటనే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకొని, రవాణా కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వం ధాన్య సేకరణ ను ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, అధికారులు ఏ దశలోనూ అలక్ష్యం వహించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, సేకరణ సవ్యంగా జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, డిఆర్వో రాజేశ్వరి, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత కల్పించాలి

**ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 4:**
ప్రజావాణిలో ప్రజలు ఇచ్చిన దరఖాస్తులకు ప్రత్యేక ప్రాధాన్యతనిచ్చి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి సందర్భంగా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్, పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. నేలకొండపల్లి మండలం మంద్రాజుపల్లి గ్రామానికి చెందిన కొమ్మరాజు ప్రేమలత, తాను మానసిక వికలాంగురాలినని, తల్లిదండ్రులు చనిపోయారని, చాలా బీదరికంలో ఉన్నట్లు, డబల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరుకు కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసీల్దార్ నేలకొండపల్లికి రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. వైరా మాటూరిపేట గ్రామానికి చెందిన పానేం స్పందన, తాను బి.టెక్ చేసి, ఇంటి వద్ద ఖాళీగా ఉన్నట్లు, సత్తుపల్లి మైనారిటీ కళాశాల, హాస్టల్ నందు అవుట్ సోర్సింగ్ జాబ్స్ ఉన్నాయని నోటిఫికేషన్ వచ్చినట్లు, అందులో డేటా ఎంట్రీ ఆపరేటర్ పోస్ట్ ఇప్పించగలరని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా మైనారిటీ అభివృద్ధి అధికారికి రాస్తూ పరిశీలించి తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. కూసుమంచి మండలం బోటీమీది తాండ గ్రామానికి చెందిన డి. రాజేశ్వరి, తనకు డిగ్రీ బిఎస్సి నర్సింగ్ సీటు ఇప్పించుటకు కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారికి రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండల పరిధిలో చేపడుతున్న ప్రజావాణి కార్యక్రమంలో మండల, గ్రామ పరిధి సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా జిల్లా అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రతి శుక్రవారం ప్రజావాణి దరఖాస్తుల పెండింగ్ పై సమీక్ష చేయాలని ఆయన అన్నారు. వచ్చే శుక్రవారం కలెక్టరేట్ లో మహిళా ఉద్యోగినులకు ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కార్యక్రమం, అందరూ ఉద్యోగులకు ఎథిక్స్ పై అవగాహన కల్పించి, ప్రజలతో అధికారులు, సిబ్బంది ప్రవర్తన పై అవగాహన కార్యక్రమం ఏర్పాటుచేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం రాజేశ్వరి, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ.ఓ. అరుణ, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంద్రమ్మ కమిటీలో సీనియర్లకు అవకాశం కల్పించాలి

**అవగాహన లేని నాయకులకు అవకాశం కల్పిస్తే పార్టీకి త్రీవ నష్టం**
**ఇందిరమ్మ ఇండ్ల కమిటీలపై అన్యాయం చేస్తే పీసీసీ చీఫ్‌కు ఫిర్యాదు చేస్తా!**
**రంగారెడ్డి జిల్లా డిసిసి అధికార ప్రతినిధి బొంగు వెంకటేష్ గౌడ్**

**ఎల్బీనగర్ నీలగిరి వార్త (నవంబర్ 4):**
ఇందిరమ్మ కమిటీలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పార్టీ అధికారంలోకి రావడానికి కష్టపడిన నాయకులకు, కార్యకర్తలకు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నదని రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి బొంగు వెంకటేష్ గౌడ్ అన్నారు. గత 10 ఏళ్లుగా పార్టీ అధికారంలో లేకపోయినా కష్ట కాలంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న పార్టీ జెండానే నమ్ముకుని ఉన్న కార్యకర్తలకు ఇందిరమ్మ ఇండ్ల కమిటీలో అవకాశం కల్పించాలని ఆయన కోరారు. రంగారెడ్డి జిల్లా పరిధిలోని గ్రామపంచాయతీ మండల కమిటీ మరియు వార్డ్ కమిటీలను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి ఇందిరమ్మ కమిటీలో లబ్ధిదారులకు అవకాశం కల్పించాలని అన్నారు. ఎన్నో ఏళ్లుగా పార్టీ జెండాను మోసిన వారిని కాదని పారాచూట్ల పార్టీ మారి వచ్చిన నాయకులకు ఇంద్రమ్మ ఇండ్ల కమిటీలో అవకాశం కల్పించవద్దు అని అన్నారు. పార్టీ పట్టిష్ట కోసం పనిచేస్తున్న నాయకులను పరిగణలోకి తీసుకోవాలని కోరారు. పార్టీ క్యాడర్ పట్ల అవగాహన లేని నాయకులకు అవకాశం కల్పిస్తే పార్టీకి తీవ్ర నష్టం వాటిల్లుతుందని తెలిపారు.
ఇందిరమ్మ కమిటీలో ఎవరికి అవకాశం ఇస్తారో అంటూ పార్టీ కార్యకర్తలు అయోమయంలో ఉన్నారని పార్టీకి అందుబాటులో ఉండే కార్యకర్తలకు నాయకులకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.గత కొన్నేళ్లుగా పార్టీని నమ్ముకున్న వారికి కాకుండా పార్టీ మారి వచ్చిన వారికి ఇందిరమ్మ ఇండ్ల కమిటీలో అవకాశం కల్పిస్తే పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కు , పార్టీ పెద్దలు దృష్టికి తీసుకెళ్తాను అన్నారు.

# రోడ్డు నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

**ఖమ్మంలో సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల**

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 4:**
సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖా మాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. సోమవారం ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని 18వ డివిజన్ శ్రీరామ్ నగర్, నెంబర్-10 నందు టి.యు.ఎఫ్. ఐ.డి సి. నిధులు ఒక కోటి 75 లక్షలతో చేపట్టిన సి.సి. రోడ్డు నిర్మాణ పనులకు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతతో ఉండాలని, పద్ధతి ప్రకారం, లైన్, లెవెల్, అందంగా, నీరు ఎక్కడికి వెళ్ళాలో అక్కడికి వెళ్లేలా సరిగ్గా ఉండాలని అన్నారు. రోడ్డు వెడల్పు వర్క్ ఆర్డర్ ప్రకారం చేపట్టాలని, పనుల నాణ్యతలో ఎక్కడా రాజీ పడవద్దని అన్నారు. డ్రెయిన్ల పై షాపులు, ఆక్రమణలు చేపట్టవద్దని, ప్రజలకు ఇబ్బందులు కలుగుతాయని అన్నారు. నదుల్లో ఇండ్ల నిర్మాణాలు, కాల్వల ఆక్రమణ, చెరువు అలుగుల ఆక్రమనలతో ప్రజలకు కష్టాలు వచ్చాయని, మున్నేరు వరదల కు కారణం ఇదేనని అన్నారు. చేసే పని పది కాలాల పాటు అందరికి ఉపయోగపడేలా ఉండాలని మంత్రి



అన్నారు. ఖాళీ ప్లాట్ల పరిశుభ్రత వుండేలా చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. పరిశుభ్రత ఉంటే రోగాల బారిన పడరని, ఆరోగ్యంగా ఉంటే పిల్లలు బాగా చదివి అభివృద్ధి చెందుతారని, పరిశుభ్రత పాటించడం ప్రజలు బాధ్యతగా తీసుకోవాలని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఇంచార్జ్ నగరపాలక సంస్థ కమీషనర్ డా. పి. శ్రీజ, 18వ డివిజన్ కార్పొరేటర్ మందడపు లక్ష్మి మనోహర్, కార్పొరేటర్లు కమర్తపు మురళీ, మేడారపు వెంకటేశ్వర్లు, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు పత్రాలతో సహకార సీఈవోగా శ్రీనివాసరావు

**ధాన్యం కొనుగోలు కమీషన్ 12 లక్షలు స్వాహా..?**
**గ్రీవిన్స్‌లో ఫిర్యాదు చేసిన బాధితులు**
**విచారణకు ఆదేశించిన కలెక్టర్**

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 4 :**
తప్పుడు పత్రాలతో కల్లూరు సహకార సంఘం సీఈవో గా బీరవల్లి శ్రీనివాసరావు జాయిన్ అయి ధాన్యం కొనుగోలు కమీషన్ 12 లక్షలు స్వాహా చేశాడని కల్లూరు మండలం పుల్లయ్య బంజరకు చెందిన తోట ప్రవీణ్ సోమవారం గ్రీవిన్స్‌లో జిల్లా కలెక్టర్‌కు పిర్యాదు చేశాడు. ఈ సందర్భంగా తోట ప్రవీణ్ మాట్లాడుతూ తాను ఎల్.ఎస్.సి.ఎస్ కల్లూరు నందు ఫిబ్రవరి 2, 2019 నుండి జనవరి 5, 2024 వరకు డైలీ వేజ్ కంప్యూటర్ ఆపరేటర్‌గా విధులు నిర్వహించానన్నారు. కల్లూరు సహకార సంఘంలో ప్రస్తుతం సీఈవో గా బీరవల్లి శ్రీనివాసరావు ఏప్రిల్ 6 2006 నా స్టాఫ్ అసిస్టెంట్ గా జాయిన్ అయ్యానని తెలిపాడని ఆరోపించారు. 2022 సీఈవో రిటైర్మెంట్ కావడం వలన సంఘ పాలకవర్గం తీర్మానం మేరకు సీఈఓ గా ఎన్నుకోబడినానని బీరెల్లి శ్రీనివాసరావు తెలియజేశాడని తెలిపారు. కానీ బీరవల్లి శ్రీనివాసరావు సబ్ స్టాఫ్‌గా ఉద్యోగంలో జాయిన్ అయ్యాడని గత నాలుగు సంవత్సరాల నుండి ప్యాడి కమిషన్ రూపంలో వచ్చిన సొమ్మును మాకు ఇవ్వకుండా ఇచ్చినట్లు చూపించి ఉద్దేశపూర్వకంగానే పాలకవర్గాన్ని కూడా మోసం చేశాడని ఆరోపించారు. కమిషన్ గురించి అడిగినప్పుడు సమాధానం దాటవేస్తూ బెదిరింపులకు గురి చేశాడని, మీ దిక్కున్న కాడ చెప్పుకో పొమ్మని మానసికంగా వేధించడం వల్లనే విధుల నుండి వైదొలిగానని తెలిపారు. ధాన్యం కొనుగోలులో వచ్చిన కమిషన్ 12 లక్షల రూపాయలను బీరవల్లి శ్రీనివాసరావు



స్వహా చేసేసాడని ఆరోపించారు. ఏప్రిల్ 6, 2006న క్లర్కుగా జాయిన్ అయ్యానని శ్రీనివాసరావు లిఖితపూర్వకంగా రాసిచ్చాడని తెలిపారు. ఇట్టి విషయమై పలు దిన పత్రికలలో ప్రచురితమైందన్నారు. 2021లో మమ్ములను పర్మినెంట్ చేయాలని ప్రభుత్వం ఇచ్చిన జీవో 44 ను కూడా అమలుపరచకుండా మాకు తీవ్ర అన్యాయం చేశాడని ఆరోపించారు. బీరవల్లి శ్రీనివాసరావు ఉద్దేశపూర్వకంగానే ఫోర్జరీ చేసి, సర్వీస్ రికార్డును ట్యాంపరింగ్ చేసి, ఉద్యోగం చేయకుండా బెదిరింపులకు గురిచేసి మాకు రావలసిన దాన్యం కొనుగోలు కమిషన్ 12 లక్షలు స్వాహా చేసిన విషయమై పూర్తిస్థాయి విచారణ జరిపి సదరు శ్రీనివాసరావుపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలన్నారు. కేవలం శ్రీనివాసరావు ద్వారానే నష్టపోయిన తోట ప్రవీణ్, నల్లగట్ల రాజేష్ లకు కోల్పోయిన ఉద్యోగాన్ని కల్పించి, ధాన్యం కొనుగోలు కమిషన్ ఇప్పించాలని కలెక్టర్ ను వేడుకున్నారు. ఇట్టి విషయమై కలెక్టర్ వెంటనే విచారణ చేయాలని డిసిఓ ను ఆదేశించారు.

# రేషన్ కార్డు లేకపోయినా మొదటి విడతలో ఇందిరమ్మ ఇల్లు

**రెండో విడత నుంచి రేషన్ కార్డు ఉంటేనే అర్హులు**
**పంచాయతీ కార్యదర్శులు స్థానికంగానే నివాసం ఉండాలి**
**పనిలో నిర్లక్ష్యం వహించే వారిపై వేటు వేయండి**
**రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి**
**తిరుమలాయపాలెం మండలంలోని అన్ని గ్రామాల్లో నెలకొన్న తాజా పరిస్థితులపై సమీక్ష**

**ఖమ్మం(కూసుమంచి), నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 4:**
రేషన్ కార్డు లేకపోయినా మొదటి విడతలో పేదోళ్లు, బహు పేదోళ్లు ఇలా కేటగిరిల వారీగా పరిశీలించి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చేందుకు నిర్ణయం తీసుకున్నామని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. త్వరలోనే రేషన్ కార్డుల జారీ ప్రక్రియ మొదలవుతుందని పేర్కొన్నారు. రెండో విడత నుంచి రేషన్ కార్డు ఉంటేనే ఇందిరమ్మ ఇళ్లు పొందేందుకు అర్హులవుతారని స్పష్టం చేశారు. కూసుమంచిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తిరుమలాయపాలెం మండలంలోని అన్ని గ్రామాల ముఖ్య నాయకులు, ముఖ్య కార్యకర్తలతో మంత్రి పొంగులేటి సోమవారం సమావేశమైయ్యారు. ఆయా గ్రామాల్లో నెలకొన్న తాజా పరిస్థితులపై సంబంధిత అధికారులు, నాయకులతో సమీక్షించారు. ఈ సందర్భంగా



సమీక్ష అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... ఏ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆ గ్రామంలోనే నివాసం ఉండాలని అప్పుడే స్థానిక స్థితిగతులపై పట్టుకలిగి ఉంటారని పేర్కొన్నారు. గతంలోనూ ఈ విషయాన్ని చెప్పినట్లు గుర్తు చేశారు. వీలైనంత త్వరగా వారు పనిచేస్తున్న గ్రామంలోనే నివాసం ఉండేలా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. గ్రామ కార్యదర్శులపై ఎంపీడీవోల పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలని సూచించారు. పనుల్లో నిర్లక్ష్యం వహించే కార్యదర్శులపై నిర్దాక్షణంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయా గ్రామపంచాయతీ పరిధిలో వికలాంగుల, వృద్ధాప్య, వితంతు మొదలగు పెన్షన్ కు అర్హులైన వారిని గుర్తించాలని, అనర్హులకు ఒకరికి కూడా పెన్షన్ ఇవ్వొద్దని అన్నారు. అర్హులకు ఎంతమందికి ఇవ్వడానికైనా ప్రభుత్వం సిద్ధంగా ఉందని పొరపాటున ఒక అనర్హుడికి ఇచ్చినా ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. ఆ అనర్హుడిని ఉదాహరిస్తూ అర్హత లేని వారు ఇంకెందరో పెన్షన్ తమకూ ఇవ్వాలని ఇబ్బందులకు గురిచేస్తారన్నారు. కావున వాటి మీద దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. రాబోవు ఏడాదిలోపు నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీల సమస్య తీరుతుందని.. అత్యవసరమైనవి తన దృష్టికి తెస్తే తక్షణమే నిర్మాణం చేపట్టేలా చూస్తానని పేర్కొన్నారు.

# టోల్ ఫ్రీ ద్వారా ఉచిత న్యాయసేవ

**జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి నాగరాణి**



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**
టోల్ ఫ్రీ 15100 ద్వారా ఉచిత న్యాయసేవ పొందవచ్చని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి నాగరాణి అన్నారు. సోమవారం 15100 టోల్ ఫ్రీ నంబర్ వాల్ పోస్టర్లను కామారెడ్డి కోర్ట్ లైసన్ అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి పోలీస్ స్టేషన్లో ఈ వాల్ పోస్టర్లను ఉంచి విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. కార్యక్రమంలో కోర్ట్ లైసన్ అధికారులు మురళి, రామేశ్వర్ రెడ్డి, సీనియర్ సివిల్ జడ్జి కోర్ట్ సీనియర్ సూపరింటెండెంట్ భుజంగ రావు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సూపరింటెండెంట్ చంద్రసేన్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ ఖాన్, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**
రైతులు విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తమ సిబ్బంది సూచనలతో పాటు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ట్రాన్స్ కో ఎస్ఈ రమేశ్ బాబు అన్నారు. సోమవారం కామారెడ్డి రూరల్ పరిధిలోని టేక్రియాల్‌లో అధికారులు రైతు పొలంబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రమేశ్ బాబు మాట్లాడుతూ మోటార్లకు కెపాసిటర్లు పెట్టుకోవాలని, ఇనుప స్టారర్ డబ్బాలకు బదులు ప్లాస్టిక్ డబ్బాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ట్రాన్స్ ఫార్మర్లు, వ్యవసాయ బావుల వద్ద ఏమైనా విద్యుత్ సమస్యలుంటే తమ సిబ్బందికి సమాచారం ఇవ్వాలన్నారు. ఆయన వెంట డీఈ కళ్యాణ్ చక్రవర్తి, ఏఈ శ్రీనివాస్ ఉన్నారు.

# అవగాహన కార్యక్రమంలో ఎస్సై రాజశేఖర్



**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :**
మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని అందుగులపేట గ్రామంలో సోమవారం పట్టణ పోలీస్ ఆధ్వర్యంలో కళాప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ ఎస్సై రాజశేఖర్ మాట్లాడుతూ సాంఘీక దురాచారాలు, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల నివారణ, బాల్య వివాహాలు, మూఢ నమ్మకాలు, హత్యలు, ఆత్మ హత్యలు, లైంగిక వేదింపులు, గంజాయి, గుడుంబా, జూదం వంటి సమాజాన్ని పట్టి పీడిస్తున్న దురాచారాలు, నూతన చట్టాలపై గ్రామీణ ప్రజలకు అవగాహన కలిపిస్తున్నామని అన్నారు. షీ టీమ్, దయాల్ 100, అభయ యాప్, ఇతర రుగ్మతల పట్ల ఆట, పాటలు, నాటికల ద్వారా ప్రజలకు సంపూర్ణ అవగాహన వస్తుందని అన్నారు. అదనపు ఎస్సై శ్రీనివాస్, ఎఎస్ఐ మాజీద్ ఇతర సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.